Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
4-1-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:14
సంచిక:53

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు

బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటారు

కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారని...పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్ల మొసలి కన్నీళ్లు పెట్టుకుంటున్నారని...బిసి బిడ్డ ఈటెల రాజేందర్‌ను మెడపట్టి గెంటిన విషయం మరచి పోయారన,కవిత బిసి డిక్లరేషన్‌పై మంత్రి పొన్న ప్రభాకర్ ఎద్దేవా చేశారు.

2లో



# వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ

## నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్‌లో త్వరగా పూర్తి

## అటవీ, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం

రెండు శాఖల్లో ఒక్కో అధికారి నియామకం

ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బిటి రోడ్డు

గత పదేళ్లలో భ్రష్టుపట్టిన పరిపాలన

అధికారంలోకి రాగానే గాడిన పెట్టాం

అప్పుల కారణంగా మరిన్ని పనులు చేపట్టలేకపోతున్నాం

గెజిటెడ్ ఆఫీసర్స్ డైరీ ఆవిష్కరణలో సిఎం రేవంత్

రీజినల్ రింగ్ ర ఓడ్డుపై సమీక్షలో సిఎం రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రీజినల్ రింగ్ రోడ్డు కోసం భూసేకరణ పక్రియ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నాగ్‌పూర్ నుంచి విజయవాడ కారిడార్ కోసం జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ పక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.సచివాలయంలో ఆర్ఆర్ఆర్, జాతీయ, రాష్ట్ర రహదారులపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణపై అటవీ శాఖ పరిధిలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. అటవీ, ఆర్అండ్‌బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖలు ప్రత్యేక అధికారులను నియమించాలని రేవంత్‌రెడ్డి సూచించారు. రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను పరిగణనలోకి తీసుకొని రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం విడతల వారీగా నిధులు విడుదల చేయాలని సీఎం ఆదేశించారు.

- మిగతా 2వ పేజీలో



## వణికిస్తున్న చలి

**సాధారణంకంటే పడిపోయిన కనిష్ట ఉష్ణోగ్రతలు**

**అత్యల్పంగా సిర్పూర్‌లో 6.5 డిగ్రీల సెల్సియస్ నమోదు**

**అల్పపీడన ప్రభావం తొలగిపోవటంతో పెరిగిన చలి**

**గరిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం సాధారణంకంటే అధికంగానే..**

హైదరాబాద్: రాష్ట్రంలో చలి గజగజ వణికిస్తోంది. కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంకంటే దిగువకు పడిపోయాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం, ఉపరితల ఆవర్తన ప్రభావాలతో గతవారం వరకు సాధారణ స్థితి కంటే కాస్త అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతూ వచ్చాయి. ప్రస్తుతం ఆ ప్రభావం తొలగిపోవడంతో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి.

2లో

## మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

### రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో

మిగతా 2లో



## 6న చర్లపల్లి టర్మినల్ ప్రారంభోత్సవం

### వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఆధునికీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. రూ.430 కోట్ల వ్యయంతో నిర్మించిన దీన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 6వ తేదీన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తారు. దీంతో సికింద్రాబాద్‌పై భారం తగ్గనుంది. రైళ్లను ఇక చర్లపల్లి వరకు కొనసాగిస్తారు.



మిగతా 2లో



## నటుడు అల్లు అర్జున్‌కు ఊరట

### సంధ్యా థియేటర్ ఘటనలో రెగ్యులర్ బెయిల్ మంజూరు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సినీనటుడు అల్లు అర్జున్ కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసింది. అల్లు అర్జున్ పిటిషన్‌పై ఇటీవల వాదనలు ముగియగా..

## నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థితికి ఎదగాలి

కేసీఆర్ వైపే గిరిజన సమాజం

ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలి

హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని



మిగతా 2లో



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** ఫార్ములా ఈ–రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు

క్రైమ్ మిర్రర్
తెలంగాణ
2
శనివారం
4-1-2025

# మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్ 2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.

# వీలైనంత త్వరగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి)

నాగ్ పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. అటవీశాఖ, ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని,రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ఇందుకు ప్రత్యేకంగా నియమించాలని సూచించారు. రెండు శాఖలు సమావేశమై సంబంధిత శాఖల పరిధిలోని భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలని సూచించారు. కొత్త గ్రామపంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాల్సిందేనని ఆదేశించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక ఏ గ్రామానికి రోడ్డు లేదనే మాట వినబడొద్దని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్క పాల్గొన్నారు.

**గత పదేళ్లలో భ్రష్టుపట్టిన పరిపాలన**

గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం పరిపాలన వ్యవస్థను భ్రష్టు పట్టించిందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిపాలన వ్యవస్థను పునరుద్ధరించే ప్రయత్నం చేశామని ఉద్ఘాటించారు.. సచివాలయంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు హాజరయ్యారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు సీఎం తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం కష్టకాలంలో బాధ్యతలు చేపట్టిందని అన్నారు.



ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రత్యేక రాష్ట్రంలో మీరు ఎదుర్కొన్న ఇబ్బందులు అందరికీ తెలుసునని చెప్పారు. అలాంటి పరిస్థితుల్లో ఒక గొప్ప అవకాశం తమ ప్రభుత్వానికి ఇచ్చారని గుర్తుచేశారు. తాము అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రజలకోసం పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతీ నెల మొదటి తేదీన జీతాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. తమ ప్రభుత్వంపై ఆధారపడి ప్రజల కోసం పనిచేసే వారికి ప్రతీ నెలా మొదటి తేదీనే జీతాలు ఇస్తున్నామన్నారు. అక్కడక్కడా కొన్ని సమస్యలు ఉన్నాయని అన్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల ప్రభుత్వానికి ఆదాయం లేకపోవడంతో కొన్ని సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

'ప్రతీ నెల ప్రభుత్వానికి వచ్చే ఆదాయం రూ.18500 కోట్లు. ఇది ప్రభుత్వ అవసరాలకు సరిపోవడం లేదు. అన్నీ సక్రమంగా నిర్వహించాలంటే రూ.30వేల కోట్లు కావాలి. వచ్చే ఆదాయంలో రూ.6500కోట్లు ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు, ఇతర అవసరాలకు చెల్లిస్తున్నాం. మరో రూ. 6500 కోట్లు ప్రతీ నెల అప్పులు చెల్లించాల్సిన పరిస్థితి. మిగిలిన రూ. 5500 కోట్లలో సంక్షేమ పథకాలు అమలు చేయాల్సిన పరిస్థితి. కనీస అవసరాలకు ప్రతీ నెల రూ. 22500 కోట్లు కావాలి. వచ్చిన ఆదాయంతో పోలిస్తే రూ.4000 కోట్లు తక్కువ పడుతోంది. సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలకు చేర్చేది ఉద్యోగులే. మేము అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రంలో సామాజిక మార్పును తీసుకొచ్చాం. ఆర్థికపరమైన మార్పులు తీసుకురావాలంటే ఇంకా కొంత సమయం పడుతుంది. రాష్ట్ర ఆదాయాన్ని పారదర్శకంగా ఖర్చు చేసేందుకు మీరు ఎలాంటి సలహాలు ఇచ్చినా తీసుకుంటాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 'ప్రభుత్వ ఆదాయం ప్రతీ నెలా మరో రూ.4000 కోట్లు పెంచుకోవాలి. సంక్షేమ పథకాలు నిజమైన లబ్దిదారుడికి చేరేలా చర్యలు తీసుకోవాలి. ఈ ప్రభుత్వం మనది?ఆదాయాన్ని పెంచాలన్నా, పెంచిన ఆదాయం పంచాలన్నా మీ చేతుల్లోనే ఉంది. మీ సమస్యలు చెప్పండి? పరిష్కారానికి కార్యాచరణ చేపడతాం. ఈ ప్రభుత్వం మీ సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరిస్తుంది. సమస్యల పరిష్కారానికి మీరు ధర్నాలే చేయాల్సిన అవసరం లేదు. చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి. రాజకీయాల కోసం కొందరు నిరసనలు, ధర్నాలకు ప్రేరేపిస్తున్నారు. వారి ఉచ్చులో పడితే చివరకు నష్టపోయేది మీరే. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని మాకు ఉన్నా చేయలేని పరిస్థితి. సర్వశిక్షా అభియాన్ కేంద్ర ప్రభుత్వ స్కీమ్. ఆ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే అవకాశం లేదు. నిబంధనలకు విరుద్ధంగా రెగ్యులరైజ్ చేస్తే న్యాయస్థానాల్లో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అవకాశం లేకపోయినా రెగ్యులరైజ్ చేయాలని పట్టుబడితే సమస్య పెరుగుతుంది తప్ప పరిష్కారం కాదు. ప్రభుత్వ ఆదాయం పెంచుకునేం దుకు మీ సహకారం కావాలి. మీ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తాం. మిమ్మల్ని కష్టపెట్టి మీకు నష్టం కలిగే పనులు మా ప్రభుత్వం చేయదు' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి జి ఓ అధ్యక్ష్యుడు ఏలూరి శ్రీనివాసరావు , టీజీఓ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ,సహ అధ్యక్ష్యుడు శ్యామ్ , రాష్ట్ర నేతలు ఉపేందర్ రెడ్డి, జగన్మోహన్ రావు, లక్ష్మణ్ గౌడ్, కృష్ణాయాదవ్, సహదేవ్ ,రామకృష్ణ గౌడ్

,దీపారెడ్డి,సుజాత ,పరమేశ్వర్ రెడ్డి ,అస్నాల శ్రీనివాస్ 33 జిల్లాల టీజీఓ అధ్యక్ష్య,కార్యదర్శులు పాల్గొన్నారు.

## నటుడు అల్లు అర్జున్‌కు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. రూ.50వేలు, రెండు పూచీకత్తులను సమర్పించాల్సిందిగా న్యాయస్థానం ఆదేశించింది.'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో పోలీసులు ఆయన్ను జైలుకు తరలించారు. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో అల్లు అర్జున్ విడుదలయ్యారు.మరోవైపు నాంపల్లి కోర్టు విధించిన రిమాండ్ ముగియడంతో ఆయన వర్చువల్‌గా విచారణకు హాజరయ్యారు. అదే రోజు అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు రెగ్యులర్ బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన నాంపల్లి కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ

(మొదటి పేజీ తరువాయి)

హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇటీవల దాన కిశోర్ ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## 6న చర్లపల్లి టర్మినల్ ప్రారంభోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

గత ఏడాది డిసెంబరు 28న ఈ టెర్మినల్‌ను కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌ల చేతులమీదుగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు జరిగాయి. అయితే మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంతో ఆ కార్యక్రమం వాయిదా పడింది. కశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం చేసేందుకు చేపట్టిన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా ప్రాజెక్టులో కీలక పనులు గత నెలలో పూర్తయ్యాయి. దీంతో దేశంలో మిగతా ప్రాంతాల నుంచి కశ్మీర్ లోయకు రైళ్లు నడిపేందుకు మార్గం సుగమమైంది. ఈ అనుసంధాన ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రధాని మోదీతో ఈ నెల 6వ తేదీన ఏర్పాటు చేశారు. ఇదే సందర్భంగా చర్లపల్లి టెర్మినల్‌ను కూడా ప్రారంభించాలని ప్రధానిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అశ్వినీ వైష్ణవ్‌లు కొద్దిరోజుల క్రితం కలిసి కోరగా అందుకు ఆయన అంగీకరించారు. చర్లపల్లిలో జరిగే ప్రారంభోత్సవంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, కశ్మీర్‌లో జరిగే కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పాల్గొంటారు. కశ్మీర్‌కు ఓ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు, రెండు మెయిల్ ఎక్స్‌ప్రెస్‌లను ప్రారంభించే అవకాశం ఉంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రైలును ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. ఈ రైలు కాజీపేట స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం. ఈ రైలును ప్రవేశపెట్టడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది.-

## వణికిస్తున్న చలి

(మొదటి పేజీ తరువాయి)

శుక్రవారం రాష్టంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణంకంటే కాస్త ఎక్కువగానే నమోదైనప్పటికీ.. కనిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యాయి. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ), తిర్యాణి మండలం గిన్నెధరిలో 6.5 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. చాలా ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 5.6 డిగ్రీ సెల్సియస్ వరకు తక్కువగా నమోదయ్యాయి. గరిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం నల్లగొండ మినహా అన్ని ప్రాంతాల్లో సాధారణం కంటే 3 డిగ్రీల మేర అధికంగా నమోదు కావడం గమనార్హం.

# నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థితికి ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి)




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. 'అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారేనని అన్నారు. 'ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు తెదేపా ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయన్నారు. 'దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కో-వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు. జీరో పావర్టీ మన లక్ష్యం కావాలి. 90 దేశాలకు కరోనా వ్యాక్సిన్ అందించిన ఘనత మనది. టాప్-10లో ఉన్న తెలుగు పారిశ్రామికవేత్తలు ఇతరులకు మెంటార్‌గా ఉండాలి. ఎక్కడున్నా.. ఎలా ఉన్నా.. పుట్టిన రాష్ట్రాన్ని మర్చిపోవద్దు. ఇప్పుడు చేయాల్సింది హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్. టెక్నాలజీని సరిగా వినియోగించుకుంటే ప్రపంచాన్ని జయించవచ్చు. తెలుగు వారికి గౌరవం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. తెలుగు భాషకు గిడుగు రామ్మూర్తి ఎంతో సేవ చేశారు. తెలుగు భాష వికాసానికి రామోజీరావు ఎంతో కృషి చేశారు' అని చంద్రబాబు అన్నారు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని సంఘటిత పరిచి... తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి, కళలు, సంప్రదాయ విలువలు, తెలుగు జాతి వారసత్వ సంపదను పరిపుష్టం చేస్తూ నేటితరం, భావితరాలకు అందించే లక్ష్యంతో సమావేశాలు, చర్చలు, సమాలోచనలు, కళా ప్రదర్శనలు నిర్వహించనున్నారు. వివిధ రంగాలకు చెందిన తెలుగు ప్రముఖులు, సినీ నటులు, విదేశాల్లో ఉన్న తెలుగు సంఘాల ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు. 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాజరు అవుతారని సమాఖ్య అధ్యక్షురాలు ఇందిరాదత్ తెలిపారు. ప్రపంచ తెలుగు సమాఖ్యకు 1993లో శ్రీకారం చుట్టారు. తొలి మహాసభలు 1996లో హైదరాబాద్‌లో జరిగాయి. దాదాపు 30 ఏళ్లకు మళ్లీ ఇప్పుడు రెండోసారి నగరంలో నిర్వహిస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు విజయవాడ, విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై, దిల్లీ, సింగపూర్, దుబాయ్, మలేసియాలలో మహాసభలు జరిగాయి.

# అధికార మత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

అధికారమత్తు దిగడంతో ప్రజలు గుర్తుకొస్తున్నారు బీసీ డిక్లరేషన్‌కు సంబంధించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. బీసీల కోసం మాట్లాడుతున్నందుకు సోదరి కవితకి అభినందనలు అని అన్నారు. నాయకత్వం మధ్య గ్యాప్ ఉందనే కవిత మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. కవిత గతంలో బతుకమ్మ, తర్వాత జాగృతి ఇప్పుడు బీసీ నినాదం అందుకున్నారన్నారు. శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ..కొందరికి అధికారం మత్తు దిగి మస్తు గుర్తుకొస్తాయంటూ సెటైర్ విసిరారు. బీఆర్ఎస్ తమ పార్టీ పదవుల్లో బీసీలకు అవకాశమివ్వాలన్నారు. పార్టీ ఓనర్లలో తాను ఒకడిని అని ఈటెల రాజేందర్ అన్నందుకు మెడలు పట్టి బయటకి పంపారని విమర్శించారు. కవిత చేసే పనికి కొంత సంతోషం, కొంత బాధ కలుగుతోందన్నారు. పదేండ్లలో బీసీల కోసం మాట్లాడని వాళ్లు ఈరోజు మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు.బలహీన వర్గాలకు అవకాశం ఇవ్వకుండా తొక్కి పెట్టిన వాళ్లు ఈరోజు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మా పార్టీలో బలహీన వర్గాలకు అన్యాయమైతే పార్టీలో చర్చిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు అన్యాయం జరిగితే మాట్లాడే అవకాశం ఉందా? అని ప్రశ్నించారు. బీసీల శక్తి గుర్తించారు కాబట్టే కవిత బీసీ రాగం ఎత్తుకున్నారన్నారు. కవిత మీటింగ్‌కు జనాల కోసం బ్రతిమాలాడుతున్నారని సెటైరికల్ కామెంట్స్ చేశారు. న్నికల సమయంలో తప్పా బీఆర్ఎస్ బీసీల కోసం ఏమైనా చేసిందా అని నిలదీశారు. ప్రగతి భవన్‌కు జ్యోతి రావ్ పూలే పేరు పెట్టుకున్నామని.. సావిత్రి భాయి పూలే జయంతిని మహిళా టీచర్ల దినంగా ప్రకటించామని తెలిపారు. కులగణన రిపోర్ట్ పబ్లిక్ డొమైన్‌లో పెడుతామని చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎవరెంతో వారికి అంత అని రాహుల్ గాంధీ చెప్తున్నారన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం బీసీలను ఉపయోగించుకుంటే ఊరుకోమని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.



# మహిళా లోకానికి సాయిత్రిబాయి పూలే స్ఫూర్తి

**కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి**

**జ్యోతిబా పూలే జయంతి అంటే ఆడబిడ్డల పండుగ : ఎంఎల్‌సీ కవిత**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆమె కోరారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఇందిరాపార్క్‌లో నిర్వహించిన బీసీ సంఘాల మహాసభలో ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం మహాత్మా జ్యోతిబాపూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జన్మదినమని, దేశంలోని ఆడబిడ్డలందరికీ నేడు పండగ దినమని కవిత చెప్పారు. సావిత్రబాయి పూలే పులి బిడ్డ అంటూ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. “సావిత్రిబాయిపూలే ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తు నిర్మాణం చేస్తారన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో బీసీలకు ఏం జరిగిందో ఒక్కసారి ఆలోచించాలని కోరారు. చాలా మంది కులం లేదని, కులరహిత సమాజం నిర్మిస్తామని గొప్పగొప్ప మాటలు చెప్తారు, కానీ భారతదేశంలో కులాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ కులాల ఆధారంగానే జీవిస్తున్నారన్నారు. అందుకే ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం రాసిన పెద్దలు కొన్ని హక్కులు కల్పించారని కవిత గుర్తు చేశారు. రాజ్యాంగం రాసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు దేశ ప్రజలందరూ చేతిలెత్తి మెక్కాలన్నారు. ఆయన హక్కులు కల్పించకపోతే ఎస్సీ, ఎస్టీలకు ఇప్పటికీ ఎటువంటి ఫలాలు దక్కేవి కాదని పేర్కొన్నారు. అలాగే బీసీలోని అన్ని కులాలకు రాజ్యాంగంలో రక్షణ కల్పిస్తే బాగుండేందని అన్నారు.



# సావిత్రి బాయి పూలేకు సిఎం రేవంత్ రెడ్డి నివాళి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలేకు సిఎం రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జయంతి సందర్భంగా జూబ్లిహిల్స్ నివాసంలో ఆ మహానీయురాలి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆమె అసాధారణ ప్రతిభాశాలి అని, ఆమె ఎందరో మహిళలకు విద్యనందించిన వ్యక్తి అని కొనియాడారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన వారిలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, అనిరుధ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి మొత్తం 359 దరఖాస్తులు రాక

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 359 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 103, విద్యుత్ శాఖ కు సంబంధించి 85, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 62, ఇతర శాఖలకు సంబంధించి 109 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు

## కనకదుర్గమ్మ సేవలో ఎంపి అరుణ



**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి రావటం ఎంతో సంతోషంగా ఉందని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. కుటుంబ సమేతంగా వచ్చామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు పూర్తి అయిన తరువాత రావాలని అనుకున్నామని.. మధ్యలో వరదలు వచ్చాయని.. అందుకే కొంత ఆలస్యం అయ్యిందని అన్నారు. అమ్మవారు విజయానికి ప్రతీక అని.. తనకు మంచి విజయం అందించారన్నారు. అమ్మవారి ఆశీర్వాదం తెలుగు ప్రజలు అందరికీ వుండాలని కోరుకున్నట్లు తెలిపారు. గతం కంటే ఇప్పుడు ఆలయం చాలా అభివృద్ధి చెందిందన్నారు. దర్శనం చాలా చక్కగా జరిగిందన్నారు. రాష్ట్రం విడిపోయినప్పటికి అందరికీ మంచి జరగాలి అని కోరుకున్నానన్నారు. చంద్రబాబు నాయుడు ఇక్కడ సీఎంగా ఉండి మంచి అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ఎన్డీఏలో ఉన్న సీఎం.. ఈ ప్రాంతం ఎమ్మెల్యే సుజన చౌదరి మంచి అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నట్లు ఎంపీ డీకే అరుణ వెల్లడించారు. కాగా.. ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను ఎంపీ డీకే అరుణ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం ఆలయానికి వచ్చిన ఎంపీకి ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు ఎంపీ. ఆశీర్వచనం అనంతరం లడ్డూ ప్రసాదాన్ని. అమ్మవారి చిత్రపటాన్ని ఎంపీ డీకే అరుణకు ఆలయ ఇన్‌చార్జ్ ఈవో రామచంద్ర మోహన్ అందజేశారు.

## తెలంగాణలో పెరిగిన చలితీవ్రత

**ఆదిలాబాద్‌లో 7.2 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో రోజు రోజుకు చలి తీవ్రత పెరుగుతోందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదు అవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తుండటంతో చలి తీవ్రత మరింత పెరిగిందని పేర్కొంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత ఎక్కువగా ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రత 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీలకు పడిపోయిందని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలకు రెండు రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అత్యంత కనిష్ఠంగా హెచ్‌సీయూలో 8.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. బీహెచ్‌ఈఎల్ వద్ద 8.8, రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరాంపల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. దీంతో ప్రజలు చలికి వణికిపోయారు. శుక్రవారం రాత్రి కూడా ఇలాగే ఉంటుందని, ఉష్ణోగ్రతలు అతి తక్కువకు పడిపోతాయని వాతావరణ శాఖ తెలిపింది.

# కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమ్మె విరమణ

## సమస్యలపై టీచర్లతో మంత్రి సీతక్క చర్చలు సఫలం

## నేటి నుంచి విధుల్లో చేరుతామని అధ్యాపకుల వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లతో మంత్రి సీతక్క చర్చలు సఫలం అయ్యాయి. మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. శనివారం నుంచి విధుల్లో చేరుతున్నట్లుగా కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ మినహా అన్ని డిమాండ్లకు సానుకూలంగా ప్రభుత్వం స్పందించింది. ప్రతినెలా ఐదో తేదీ లోపు జీతాలు, మహిళా టీచర్లకు 108 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్స్ మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలపై మంత్రి సీతక్క చర్చించారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల ప్రతినిధులతో మంత్రి సీతక్క సచివాలయంలోని తన పేషీలో శుక్రవారం భేటీ అయ్యారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఉద్యోగ ప్రతీకరణ మినిమం టైం స్కేల్ డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి మరోసారి సమావేశం అవుదామని మంత్రి సీతక్క చెప్పారు. మంత్రి సీతక్కతో సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు.‘మీరు మారండి.. సమాజాన్ని మార్చుదాం.. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం‘ అని డీడబ్ల్యూలకు మంత్రి సీతక్క ఉద్బోధించారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలకు బెల్స్ ప్రొవైడ్ చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయానికి బడి గంట మోగించిన తరహాలోనే అంగన్వాడీ కేంద్రాల్లో ఉదయం 9 గంటలకు బెల్ మోగించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా సంక్షేమ అధికారులు టీచర్లు ఆయాలతో సమావేశాలు నిర్వహించి లోటుపాట్లపై నివేదికలు సమర్పించాలని అన్నారు. ఎక్కడ లోపాలు లేకుండా ఇతర రాష్టాల్రకు ఆదర్శంగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ ప్లే స్కూళ్లను మించిపోయేలా పని చేయాలన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఎల్కేజీ యూకేజీకి లక్షలు వసూలు చేస్తున్నారని అన్నారు. అందుకే అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ పాఠాలను బోధిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.



# హాస్టల్ వ్యవహారంపై ముమ్మర దర్యాప్తు

## వేలిముద్రలు సేకరించిన పోలీసులు

## ఆందోళనలతో విద్యార్థినుల తల్లిదండ్రులు

**మేడ్చల్, (క్రైమ్ మిర్రర్):** మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాలలో వసతిగృహ స్నానాల గదిలో వీడియోలు చిత్రీకరించారంటూ విద్యార్థినులు చేసిన ఆరోపణలపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతోంది. కాగా హాస్టల్ బాత్‌రూమ్‌లో సీసీ కెమెరాల ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారింది. విద్యార్తినుల తల్లిదండ్రులు ఇక్కడకు చేరుకోవడంతో ఆందోళన తీవ్రం అయ్యింది. తమ పిల్లల భవిష్యత్ ఏం కానుందో అన్న ఆందోళన వారిలో కనిపిస్తోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. హాస్టల్ వార్డెన్ సహా ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. 12 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని పరిశీలిస్తున్నారు. అదుపులోకి తీసుకున్న వారి వేలిముద్రలను దర్యాప్తు బృందం సేకరించింది. మరోవైపు కళాశాలకు యాజమాన్యం మూడు రోజులపాటు సెలవులు ప్రకటించింది. వసతిగృహ స్నానాల గది వెంటిలేటర్ నుంచి తమను వీడియో తీశారంటూ మేడ్చల్ జిల్లా కండ్లకోయ సీఎంఆర్ కళాశాల ఐటీ క్యాంపస్ విద్యార్థినులు బుధవారం ఆందోళనకు దిగగా ఎన్ఎస్‌యూఐ, ఏబీవీపీ, ఎస్ఎఫ్ఐ తదితర విద్యార్థి సంఘాలు, బీజేవైఎం నేతలు మద్దతు పలకడంతో పరిస్థితి మరింత వేడెక్కింది. రాష్ట్ర మహిళా కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. యాజమాన్యానికి నోటీసు జారీ చేసింది. కమిషన్ కార్యదర్శి పద్మజా రమణ వసతిగృహానికి వచ్చి విద్యార్థుల నుంచి సమాచారం సేకరించారు. గర్ల్స్ హాస్టల్‌లో అమ్మాయిల ప్రైవేట్ వీడియోలు ఆగంతకులు తీశారని ఫిర్యాదు వచ్చాయి. ఇప్పటికే హాస్టల్ వార్డెన్‌తో సహా ఏడుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు పలు ఫింగర్ ప్రింట్‌లను కూడా పోలీసులు సేకరించారు. ఫింగర్ ప్రింట్స్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. ఆడపిల్లల వీడియోలు బయటకి





పోతాయేమోనని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫోరెన్సిక్ నుంచి వచ్చే రిపోర్ట్‌పైనే ఈ కేసు ఆధారపడి ఉంది. తాము స్నానం చేస్తుండగా వీడియోలు తీశారని.. బాత్ రూమ్‌లల్లో కెమెరాలు పెట్టారంటూ విద్యార్థినిలు ఆందోళన బాట పట్టారు. గత రెండు రోజులుగా విద్యార్థినిలు నిరసనకు దిగారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి.. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరోవైపు విద్యార్థినిల ఆందోళనకు ఎన్ఎస్‌యూఐ నాయకులు మద్దతు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే తల్లిదండ్రులు కూడా సీఎంఆర్ కాలేజ్ ప్రాంగణానికి చేరుకున్నారు. తమకు న్యాయం చేయాలంటూ విద్యార్థినులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. మరోవైపు మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస రెడ్డి అక్కడకు చేరుకుని విద్యార్థినిలతో మాట్లాడారు. ఆందోళనను విరమించాలని కోరారు. అయితే తమకు న్యాయం జరిగే వరకు ఆందోళనను విరమించేది లేదని విద్యార్థినులు స్పష్టం చేశారు. నిందితులను పట్టుకోవాలని డిమాండ్ చేశారు.

## ఆత్మహత్యలే పరిష్కారం కాదు : ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** చిన్న చిన్న విషయాలకే ఆత్మహత్యలకు పాల్పడవద్దని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఇటీవల వరుసగా పోలీసుల ఆత్మహత్యల నేపథ్యంలో ఆయన స్పందించారు. అనవసర విషయాల్లో తలదూర్చి మనస్తాపాలకు లోను కావొవద్దన్నారు. ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే తమ కుటుంబాలతో చర్చించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఎవరి ఎవరికి చెప్పకుండా ఉంటే అవి ఆత్మహత్యలకు పురిగొల్పుతాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పోలీసు సిబ్బందికి తగిన కౌన్సెలింగ్, సూచనలు ఇవ్వాలని ఆయన కోరారు. తెలంగాణలో గత 30 రోజుల్లోనే ఆరు మంది పోలీసులు తమ విలువైన ప్రాణాలను చేజేతులా నాశనం చేసుకున్నారని ఆర్ఎస్పీ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న కూడా ఒక కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ పరంపర ఇంతటితో ఆగాలి అని ఆయన అన్నారు.

## మరింత ఆలస్యంగా మంత్రివర్గ విస్తరణ

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఆరడుగులు ముందుకు, మూడు అడుగులు వెనక్కి అన్న చందంగా మారింది. ప్రజా పాలన పేరుతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం పూర్తయినా మంత్రి వర్గ విస్తరణ చేపట్టడం లేదు. కీలకమైన శాఖలు సీఎం రేవంత్ రెడ్డి వద్దే ఉండటంతో పాలన పడకేసింది. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో గురుకులాల పరిస్థితి దారుణంగా మారింది. సరైన పర్యవేక్షణ, పాలన వైఫల్యంతో విద్యార్థులు పిట్టల్లా రాలిపోతున్నారు.కాగా, గత కొన్ని నెలలుగా విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలు కొనసాగుతున్నాయి. అయితే విస్తరణ మరింత ఆలస్యం అయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. డిసెంబరు ఆఖరులోగా జరిగే అవకాశం ఉందంటూ మంత్రులు సైతం ప్రకటనలు చేయడం.. అధిష్ఠానంతో చర్చలు.. విస్తరణ ఉంటుందని అంతా భావించినా, తాజా పరిణామాలను బట్టి అలాంటి పరిస్థితులు కనిపించడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉండటం, ఈ నెల మూడో వారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం విదేశీ పర్యటనకు వెళ్లటం, ఆ తర్వాత ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో జనవరిలో మంత్రివర్గ విస్తరణకు అవకాశాలు తక్కువేనని కాంగ్రెస్ ముఖ్యనేతలు అభిప్రాయపడుతున్నారు. దీంతో పార్టీ కోసం పని చేసిన ఆశావహులు తీవ్ర నిరాశలో కూరుకుపోతున్నారు. ప్రతి పనికి ఢిల్లీ అధిష్ఠానంపై ఆధారపడటంపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పాలన పడకేయడంతో ప్రజలు ఎక్కడికక్కడ నిలదీస్తుంటే సమాధానం చెప్పలేకపోతున్నామని కాంగ్రెస్ నాయకులు వాపోతున్నారు.

## రైతుబంధు పథకాన్ని కాంగ్రెస్ బొంద పెట్టింది

**రైతులు యాచించాలని రేవంత్‌రెడ్డి కుట్ర : కేటీఆర్**



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతుబంధు పథకాన్ని బొంద పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. రైతులు యాచించాలని రేవంత్ రెడ్డి అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014లో టీఆర్ఎస్ ప్రభుత్వం రైతును రాజు చేయాలని, వ్యవసాయాన్ని స్థిరికరించాలని, ఎవరూ ఆలోచించని విధంగా విప్లవాత్మకమైన పథకానికి రూపకల్పన చేశారు. రైతుల మీద ప్రేమ ఉండే నాయకుడు కాబట్టి.. కేసీఆర్ రైతుకు పెట్టుబడి ఇవ్వాలని ఆలోచన చేశారు. దాన్ని అమలు చేశారు. ఒకసారి కాదు.. వరుసగా 11 సీజన్లకు దరఖాస్తు, దండం పెట్టే అక్కర్లేకుండా.. నేరుగా వారి ఖాతాల్లో నిధులు జమ చేశారు. రూ. 73 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు కేసీఆర్. 12వ సీజన్ వేసేందుకు పైసలు జమ చేశాం. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఉత్తరం రాసి ఆపారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాది దాటిపోయినా రైతుబంధు రూపంలో రూపాయి కూడా రైతులకు ఇవ్వలేదు.

# ప్రయాగ్ రాజ్‌లో మొదలైన కుంభ ఏర్పాట్లు

## అఖాడాల రాకతో సర్వత్రా సందడి వాతావరణం



ప్రయాగరాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు సంబంధించి సందడి మొదలయ్యింది. ఈ రోజుల్లో సూర్యోదయానికి ముందే నదిలో స్నానమాచరిస్తారు. స్వాతంత్ర్యానికి ముందు వరకూ అఖాడాలు, నాగ సాధువుల ఆధ్వర్యంలోనే మహా కుంభమేళా జరిగేది..కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ప్రభుత్వా ఆధ్వర్యంలో మహాకుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు జరుగుతున్నాయి. అప్పటి నుంచి సాధువుల పాత్ర పరిమితం అయింది. జనవరి 13 భోగి నుంచి ఫిబ్రవరి ఆఖరివారం శివరాత్రి వరకూ ప్రయాగరాజ్ లో జరిగే మహాకుంభమేళాకి దేశం నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ కుంభమేళాలో సాధువులు, సన్యాసులు, అఘోరాలు, నాగ సాధువులు దర్శనమిస్తారు. వీరంతా ఆధ్యాత్మిక జీవితాన్ని సంపూర్ణం చేసుకునేందుకు భౌతిక ఆనందాలను విడిచిపెట్టి మోక్షాన్ని అన్వేషిస్తూ ఆఖరి శ్వాస వరకూ ఉండిపోతారు. మనదేశంలో ఇలాంటి వారు దాదాపు 50 లక్షల మంది వరకూ ఉన్నారని అంచనా. కుంభమేళా లాంటి అతిపెద్ద ఆధ్యాత్మిక ఉత్సవాల సమయంలో వీరు ఎక్కువగా కనిపిస్తారు.ప్రయాగ్ రాజ్ లో జరగనున్న మహాకుంభమేళాకి అఖాడాల సందడి మొదలైంది. వీరి ప్రవేశంతో మహాకుంభమేళా వేడుకలో మరింత భక్తిపూర్వకంగా మారింది. ఆచార్య మహామండలేశ్వర స్వామి విశ్వాత్మానంద సరస్వతి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగిన యాత్ర గజాననుడి సవారీతో ప్రయాణం ప్రారంభించారు. మొదట గజాననుడి సవారీ తర్వాత ఇతర దేవతల సవారీలు కూడా యాత్రలో చూడొచ్చు. అఖాడా లను చూసేందుకు భక్తులు భారీగా తరలిచ్చారు. 20 మందికి పైగా మహా మండలేశ్వరులు, రెండు వందల మందికి పైగా నాగ సన్యాసులు యాత్రలో పాల్గొన్నారు. యాత్ర చేస్తూ మహాకుంభమేళాకి తరలివెళుతున్న అఘోరాల ఆశీర్వాదం కోసం భక్తులు పోటీ పడ్డారు. యాత్రలో పూలతో అలంకరించిన ఈటెలు ఉన్నాయి...వీటిలో 'సూర్య ప్రకాష్' అనే ప్రత్యేక బల్లెం ఉంటుంది..ఇది కేవలం ప్రయాగ్‌రాజ్ మహాకుంభ సమయంలో మాత్రమే అఖాడాలు ఆశ్రమం నుంచి బయటకు తీసుకొస్తారు. కుంభమేళాలో నాగ సాధువులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తారు. వీరి జీవన శైలి మిగిలిన ప్రజల కన్నా పూర్తి భిన్నంగా ఉంటుంది. సనాతన ధర్మాన్ని రక్షించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు. దుస్తులు, బంధాలను త్యజించి మనసుతో శరీరాన్ని శాసిస్తారు. నిరంతరం ధ్యానంలో ఉంటారు. బ్రహ్మచర్యం పాటిస్తారు. జనావాసాలకు దూరంగా ఉంటారు. అందుకే

కుంభమేళా లాంటి ప్రత్యేక సమాయాల్లో గుంపులుగా తరలివచ్చే వీరిని చూసేందుకు భక్తులు పోటీపడతారు. నాగసాధువులు తమ ప్రతిజ్ఞలో భాగంగా కనీసం 12 సంవత్సరాలకు ఒకసారి కుంభమేళాలను సందర్శించాల్సి ఉంటుంది. కుంభమేళా లాంటి ఆధ్యాత్మిక ఉత్సవాల్లో సాధువులు భారీగా పాల్గొనేలా చేయడంలో అఖాడాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. సాధు సంస్థలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, సనాతన జీవన విధానాన్ని రక్షించేందుకు ఆదిశంకరాచార్యులు ఎనిమిదో శతాబ్దంలో అఖాడాలను స్థాపించారు. ఇప్పుడు కుంభమేళాలో ఎక్కువమంది సాధువులు పాల్గొనేలా చేయడంలోనూ అఖాడాలదే కీలకపాత్ర.





## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలి

### శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటి అధ్యక్షుడు పడమటి శ్రీధర్‌రెడ్డి

గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కమిటి అధ్యక్షుడు పడమటి శ్రీధర్‌రెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు 27 మందిని సన్మానించాఉ. ఈ కార్యక్రమంలో ఎంఈవో శంకర్‌రాథోడ్, ప్రధానోపాధ్యాయులు కిషన్‌జీ, మహిళా ఉపాధ్యాయులు రూపా, దేవి, మహేశ్వరి, యామిని, ఉదయలక్ష్మి, ప్రమిద, సులక్షణ, కవిత, వసుంధర, పద్మ, జ్యోతి, నాగమణి, సునీత, శ్రీదేవి, అమ్మ ఆదర్శశ పాఠశాల అధ్యక్షురాలు సునీత, ఉపాధ్యాయులు సుదర్శన్, నర్సింహ్మాచారి, జనార్థన్‌చారి తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీఐటీలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



గండిపేట్(క్రైం మిర్రర్): మహిళా విద్యా, సామాజిక సంస్కరణ రంగంలో అగ్రగామైన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహాత్మగాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ చంద్రమోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే అందించిన సేవలను ప్రశంసిస్తూ ఉత్తేజకరమైన ప్రసంగం చేశారు. షాంతా నెరమెట్ల, షోర్ గ్రూప్ అసోసియేట్స్ ప్రధాన అడ్మినిస్ట్రేటివ్ అధికారి, ఆమె ఆదర్శాల ప్రస్తుత ప్రపంచంలోని ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులను ఆమె ధైర్యం, సాధికారత మార్గాన్ని అనుసరించాలని కోరారు. విద్యార్థులు చర్చలు, వ్యాస రచన, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. సావిత్రిబాయి చేసిన పనిని తమ అభిమానాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ధన్యవాద ప్రదర్శన, సావిత్రిబాయి పూలే ప్రచారం చేసిన విలువలను కాపాడటానికి పునరుద్ధరించిన నిబద్ధతతో ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు 4వ ఫ్లోర్ నుంచి పడి మిలట్రీ కెప్టెన్ మృతి.



గండిపేట్(క్రైం మిర్రర్): భవనంపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి భారత సాయుధ దళాలలో కెప్టెన్ హెూదాలో ఉన్న ఉద్యోగి మతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏఎంసీ సర్వీస్ కింద భారత సాయుధ దళాలలో కెప్టెన్ హెూదాలో ఉద్యోగం చేస్తున్న శంకర్ రాజ్‌కుమార్ 2025 నూతన సంవత్సరం వేడుకలు జరుపుకోవడానికి లక్నో నుంచి అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని తన నివాసానికి వచ్చాడు. ఈ నెల 2వ తేదీన మధ్యాహ్నం సమయంలో ఇంటి బాల్కానీలో నిలపడి ఉన్నాడు. ఈ సమయంలో ఒక్కసారిగా ప్రమాదవశాత్తు 4వ అంతస్తు నుంచి కిందపడిపోయాడు. పెద్ద శబ్ధం రావడంతో భార్య, పని మనిషి బయటకు వచ్చి చూడగా శంకర్‌రాజ్‌కుమార్ గ్రౌండ్ ఫ్లోర్‌లో రక్త గాయాలతో పడి పోయి ఉన్నాడు. వెంటనే స్థానికుల సహాయంతో ఓ ప్రై వేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## ముఖ్యమంత్రి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు

**సి ఎం ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన కె ఎల్ ఆర్**

**ఫోర్త్ సిటీ పనులు వేగవంతం చేస్తాం౹ కె ఎల్ ఆర్ తో సి ఎం రేవంత్ రెడ్డి**

**మహానగరానికి హెల్త్ మరియు ఎడ్యుకేషన్, ఇండస్ట్రీస్ క్యూ౹ లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మార్చేందుకు వేగంగా అడుగులు పడుతున్నాయని కాంగ్రెస్ నేత,మాజీ ఎమ్మెల్యే,నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి నివాసంలో ప్రత్యేకంగా రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు కె ఎల్ ఆర్ ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు భేటీ అయ్యారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, స్కిల్ యూనివర్సిటీ, హెల్త్ మరియు ఎడ్యుకేషన్ హబ్స్,ఇండస్ట్రియల్ పార్క్స్,మెట్రో రైలు రాకతో శరవేగంగా అభివృద్ధి చెందనుందని సీఎం రేవంత్ రెడ్డి, కేఎల్‌ఆర్ చర్చించినట్లు తెలుస్తోంది. దేశానికే తలమానికం కానున్న 330 ఫీట్ల రోడ్డు, ఓ ఆర్ ఆర్ నుండి ఆర్ ఆర్ ఆర్ వరకు విస్తరించే రోడ్లు, కంపెనీలకు భూసేకరణ సమస్య తలెత్తకుండా చూడాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు సమాచారంప్రపంచ స్థాయి అగ్ర సంస్థలు ఫోర్త్ సిటీకి క్యూ కడుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో కె ఎల్ ఆర్ జెన్నాయిగూడ,రావిర్యాల కందుకూరు మండల రైతులను భూసేకరణకు ఒప్పించటం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేశారు. రైతులు నష్ట పోకుండా పరిహారం, ప్లాట్లు, మహిళలకు సోలార్ ఎనర్జీ ప్లాంట్స్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు ముఖ్యమంత్రి దృష్టికి కిచ్చెన్నగారు తీసుకెళ్లారు. ఫోర్త్ సిటీతో పాటు మహేశ్వరం, కందుకూరు మండలాలను మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దే అంశాలను చర్చించారు. నిరంతరం మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కె ఎల్ ఆర్ ను అభినందిస్తూనే అందరిని కలుపుకొని పోవాలని స్కిల్ యూనివర్సిటీ సహా ఫోర్త్ సిటీ పనులను నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్మారెడ్డి కి సూచించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## సీఎం కప్ ఆర్చరీ రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించిన శ్రేష్ట.

గండిపేట్(క్రైం మిర్రర్): సీఎం కప్ ఆర్చరీ రాష్ట్రస్థాయి పోటీల్లో బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌లోని ఇందీవర్ విల్లాస్‌కు చెందిన హరికుమార్‌రెడ్డి కూమార్తె శ్రేష్ట బంగారు పతకాన్ని సాధించింది. జనవరి 1వ తేదీన ఖమ్మంలో జరిగిన సీఎం కప్ ఆర్చరీ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిష్టాత్మకమైన బంగారు పతకాన్ని సాధించింది. ఈ విజయం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌కు గర్వకారణం అని సోషల్ వర్క్ అసోసియేషన్ ఆఫ్ బిజెఎంసీ సభ్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రేష్టను శుక్రవారం విల్లాస్‌లో అభినందించి సన్మానించారు. ఈ అత్యద్భుత సాధనకు శ్రేష్టకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆమె మరిన్ని విజయాలు, ప్రశంసలు, ఆమె భవిష్యత్ ప్రయత్నాలలో విజయం సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నదీమ్, ప్రధాన కార్యదర్శి నరేందర్‌బాబు, విజయ్ పద్మనాభన్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## రావిర్యాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్యా శిభిరం

**కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం**

**గ్రామప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచన**




మహేశ్వరం ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని రావిర్యాలలో ఆదివారం 05/01/2025 నాడు కొండేటి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తుక్కుగుడ ,వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేస్తున్నామని హాస్పిటల్ యజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్య శిభిరం లో గర్భిణీ స్త్రీలకు,సంతాన లేమితో బాధ పడుతున్న దంపతులకు ప్రత్యేక వైద్యం, మరియు మహిళల ఇతర దీర్ఘ కాలిక సమస్యలకు సప్రదించవచ్చని తెలిపారు డా"సౌమ్య శ్రీ ప్రసూతి,గైనకాలజిస్ట్, ఇన్ఫర్టిలిరీ స్పెషలిస్ట్, గోల్డ్ మెడలిస్ట్ ని సంప్రదించాలని అన్నారు,ఈ ఉచిత వైద్య శిభిరంలో బీపీ, షుగర్, థైరాయిడ్, మరియు ఇతర దీర్ఘ కాలిక సమస్యలకుడా"ప్రమోద్ కుమార్ కె ఆర్ ని సంప్రదించి ఉచితంగా టెస్టులు చేసి ఉచితంగా మందులు ఇవ్వబడునన్నారు. రావిర్యాల గ్రామ ప్రజలందరూ ఈ సదావకాశన్ని సద్వినియోగం చేసుకోగలరని హాస్పిటల్ యాజమాన్యం కోరుతున్నారు.

# ఉర్సు ఉత్సవాలు పకడ్బందిగా నిర్వహించాలి

**జాన్పాడు దర్గా ఉత్సవాల ఏర్పాట్లపై ముందస్తు సమీక్ష సమావేశం**

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**క్రైమ్ మిర్రర్, పాలకీడు :** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని జాన్పాడు గ్రామంలో గల హజరత్ జాన్ పాడ్ సైదులు బాబా దర్గా వద్ద ప్రతి జనవరి 3 వారం 24,25, లలో జరిగే ఉర్సు ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టర్ జాన్పాడుదర్గా ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు అనంతరం దర్గా ముజబర్ సయ్యద్ జానీ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా దర్గా లోనికి ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాన్పాడు గ్రామాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఉత్సవం విజయవంతంగా జరిగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉరుసు జరిగేటప్పుడు పారిశుధ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సిబ్బందిని అధికంగా ఏర్పాటు చేసి జాతర జరిగే టైములో 24 గంటలు విధులలో ఉండేటట్లుగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ప్రతిరోజు హాజరు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీవో పద్మకు తెలిపారు. రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్గా వద్ద ఏర్పాట్లకు 65 లక్షలు మంజూరు చేశారని అలాగే సిసి రోడ్ల నిర్మాణం జాతరకు వచ్చు అన్ని రోడ్లను మరమ్మత్తులు చేయాలని పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ ప్రదీప్ కు కలెక్టర్ ఆదేశించారు. దర్గా వద్ద పర్మనెంట్ టాయిలెట్స్ నిర్మాణం కొరకు లొకేషన్స్ ను పరిశీలించాలన్నారు. తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు ప్రజలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. వీలైన చోట్ల మొబైల్ టాయిలెట్స్ మహిళల కొరకు ప్రత్యేక ఏర్పాటు చేయాలన్నారు. త్రాగునీటి కొరకు మిషన్ భగీరథ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, ట్యాంకుల ద్వారా నీటిని ఏర్పాటు చేయాలని, తాత్కాలిక బోర్ వెల్స్ ఏర్పాటు చేసుకోవాలని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల వద్ద సోప్ పీట్స్ తప్పక ఏర్పాటు చేయాలన్నారు. పారిశుద్ధ్యం కొరకు సిబ్బంది, ట్రాక్టర్లు, ట్యాంకులు, బ్లీచింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. నాలుగు పార్కింగ్ ప్లేస్ లలో నాలుగు టీములను ఏర్పాటు చేసి వారిపై ఒక సూపర్వైజర్ ని పెట్టాలని ఆర్డిఓ శ్రీనివాస్ కి సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు వ్యాపారాలకు, గృహ అవసరాలకు, ఉత్సవానికి సపరేటుగా డిస్ట్రిబ్యూషన్ లైన్స్ ఏర్పాటు చేయాలని, అలాగే తగినన్ని ట్రాన్స్ఫార్మర్లు సిద్ధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ ప్లేస్ లలో హైమాస్ లైట్ ఏర్పాటు చేయాలని, అలాగే రెండు ఆర్టీసీ బస్టాండ్ లో కూడా లైటింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యుత్ పరంగా జాగ్రత్తలన్నీ విద్యుత్ విద్యుత్ శాఖ అధికారులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు. జాతర ప్రాంతాన్ని మొత్తం మ్యాప్ సిద్ధం చేయాలన్నారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు టెంపుల్ చుట్టూ ఉన్న రోడ్లు అలాగే గ్రామంలో ఉన్న రోడ్లు మనమత్తులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పెట్టాలని దర్గా వద్ద మెయిన్ క్యాంప్ ఉండాలని రెండు అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని అలాగే హుజూర్నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మిర్యాలగూడెం ఆరోగ్య కేంద్రాల వద్ద సిబ్బంది జాతర జరుగు సమయంలో 24 గంటలు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు దర్గా వద్ద ఫుడ్ కమిటీలు ఏర్పాటు చేసి ఆహార పదార్థాలను నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని తెలిపారు .వీఐపీ లకు ప్రత్యేక ప్రోటోకాల్ అధికారి ఏర్పాటు చేయాలని ఆర్డీవో శ్రీనివాస్ కు కలెక్టర్ తెలిపారు. పోలీస్ సిబ్బంది రెండు కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయాలని అలాగే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలకు తమ పూర్తి సహకారాన్ని అందించాలని తెలిపారు . ఉత్సవానికి సంబంధించిన అన్ని శాఖల అధికారులు తమ పూర్తి అంచనాలను నివేదికలను రేపు సాయంత్రం కల్లా అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్,డిఎస్పీ, డిఎల్పిఓ యాదయ్య,డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి ప్రదీప్, ఎలక్ట్రికల్ ఏడి శక్రు నాయక్, దర్గా ముజావర్ సయ్యద్ జానీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్బారావు, గోపాల్ నాయక్, మోతిలాల్ నాయక్, దక్కన్, పెన్నా సిమెంట్స్ మేనేజర్లు,ఎమ్మార్వో,, ఎంపిడివో సిఐ,ఎస్ఐ,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసపూరిత విధానాలపై పోరాడాలి...!

**మాజీ మంత్రులను కలిసిన నవాబ్ పేట్ మండలం బీఆర్ఎస్ నాయకులు...!**

**వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి...!**

**మాజీ మంత్రులు కేటీఆర్. సబితాఇంద్రారెడ్డి..!**

**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** కాంగ్రెస్ మోసపూరిత విధానాలపైన, నిరంకుశ పాలనపై పోరాటం కొనసాగించాలని నవాబ్ పేట్ మండల బీఆర్ఎస్ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితఇంద్రారెడ్డి సూచించారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండలానికి చెందిన మండల గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల భరత్ రెడ్డి,ముఖ్య సలహాదారులు విజయ్ కుమార్,మండలాధ్యక్షులు దయాకర్ రెడ్డి,కార్య నిర్వహణ కార్యదర్శి మాణిక్య రెడ్డిలు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కేటీఆర్,సబితాఇంద్ర రెడ్డి మాట్లాడుతూ మళ్లీ కేసీఆర్ ప్రభుత్వాన్ని తీసుకొచ్చే ఏకైక లక్ష్యంతో పార్టీ శ్రేణులంతా పనిచేయాలని చెప్పారు.ఎలాంటి ప్రజా సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామన్నారు.పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని స్పష్టం చేశారు. కొత్త సంవత్సరంలో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. పార్టీ పెద్దలు చెప్పినట్లు వారి ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని నవాబ్ పేట మండల నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.





# చిల్లాపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి,మిర్యాలగూడ:** సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినంగా గుర్తించడం చాలా సంతోషంగా ఉందని ప్రధానోపాధ్యాయులు కందుల వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ జిల్లా, మిర్యాలగూడ మండలం చిల్లాపురం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి పూలే జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శం కమిటీ చైర్మన్ ఉపాధ్యాయ బృందమును ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు కందుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే ఒక గొప్ప సంఘసంస్కర్తని ఆమె మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని వారు సమాజంలో మహిళలకు గుర్తింపు తీసుకు వచ్చిన మహనీయులనీ, సమాజంలో పాతుకుపోయిన మూఢ నమ్మకాలు, బాల్య వివాహాలు, సతీసహగమనం వంటి దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు.సావిత్రి భాయి జన్మదినాన్ని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయిల దినంగా గుర్తించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ మౌనిక, ఉపాధ్యాయులు అంబటి శ్రీనివాస్, అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సైధమ్మ తదితరులు పాల్గొన్నారు...

# రామయ్య సేవలో నృసింహ సేవావాహిని

**పట్టువస్త్రాలు సమర్పించిన సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి .**



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 03 (క్రైమ్ మిర్రర్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల పరిధి లో గల పర్ణశాల శ్రీ సీతారామ చంద్ర స్వామి వారికి జరుగుతున్న అధ్యయనోత్సవాలలో భాగంగా శుక్రవారం నృసింహ అవతారాన్ని పురస్కరించుకొని నృసింహ ఉపాసకులు శ్రీ నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆలయ మర్యాదలతో రామయ్యకు లాంచనాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నృసింహ అవతారం లో భాగంగా స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించామని ఎన్ని జన్మలపుణ్య ఫలమో నిజంగా రామయ్య సేవలో తరించడమని అన్నారు. లాంచనాలను అందించిన చైతన్యస్వామికి అర్చకులు ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. పురవీధులలో ఊరేగింపు చివరి వరకు నృసింహ సేవా వాహిని బృందం భక్తులకు సేవలందించారు. బాణాసంచాతో పురవీధులు మిరమిట్లు గొలిపేలా సంస్థ సభ్యులు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమం లో ఆలయ ఇంచార్జ్ అనిల్, నృసింహ సేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి సంస్థ సభ్యులు కోలాటం భజన బృందాల సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంగ్లీష్ టాలెంట్ టెస్టులో విద్యార్థిని ప్రతిభ

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన ఇంగ్లీష్ టాలెంట్ టెస్ట్,ఉపన్యాస పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదనెమిలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని గడ్డమీది జాహ్నవి మొదటి స్థానంలో నిలిచి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శివయ్య తెలిపారు. మొదటి స్థానం సాధించిన జాహ్నవికి మండల విద్యాధికారి రాములు నాయక్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివయ్య చేతుల మీదుగా షీల్డ్,ప్రశంసా పత్రం అందజేశారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని జాహ్నవిని ఉపాధ్యాయులు చెవగాని వెంకయ్య హరికృష్ణ,ఉమారాణి, సువర్ణ లక్ష్మి,షమీం సుల్తాన,ప్రశాంతి, సుధీర్ కుమార్, విజయలక్ష్మి,సైదయ్య అభినందించారు.

# వైద్యులు సమయపాలన పాటించక మృత్యు వాత పడుతున్న ప్రజలు

**వైద్యులు సమయపాలన పాటించి ప్రాథమిక చికిత్స అందించాలి...**

**మీపై ప్రభుత్వం కోట్ల రూపాయల ఖర్చు చేస్తుంది**

**నాంపల్లి పి హెచ్ సి ని సి హెచ్ సి గా మారుస్తా...!**

**నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన చికిత్స అందితే ప్రజలు ప్రైవేటు ఆర్ ఎం పీ వైద్యులను దగ్గరకు ఆశ్రయించారని... వైద్యులు సమయపాలన పాటించాలని మీరు సమయపాలన పాటించకపోవడం వల్ల ప్రాథమిక చికిత్స సమయానికి అనుకూలంగా అందక చాలామంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... మీపై ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుందని దానిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్దేశించిన సమయంలో సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ప్రాథమిక వైద్య సిబ్బందిని ఆదేశించారు... రోజురోజుకు పేషెంట్ల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నాంపల్లి లో ఉన్న పి హెచ్ సి సెంటర్ ని సి హెచ్ సి సెంటర్ గా మారుస్తామని, ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు... మొదటి ఏ ఎన్ ఎం, రెండవ ఏ ఎన్ ఎం ల సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు.. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల తహసిల్దార్ గూగుల్ దేవ సింగ్ ఎంపిడిఓ స్వర్ణ కుమారి, ఎంపీ ఓ ఝాన్సీ, ప్రభుత్వ వైద్యాధికారులు ఇస్రత్ ఉన్నీష, భవాని, మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్ పి టి సి ఎలు గోటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు పూల వెంకటయ్య జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, పెద్దిరెడ్డి సంజీవ రెడ్డి (రాజు) గజ్జెల శివారెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఏఎన్ఎంలు ఆశా వర్కర్స్, తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# బాలు టీవీ కేబుల్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నల్గొండ, జనవరి 03(క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం రోజున, మునుగోడు క్యాంప్ ఆఫీసులో బాలు టీవీ కేబుల్ ఛానల్ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, బాలు టీవీ కేబుల్ ఛానల్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బాలు, ఉప్పల వెంకటేష్, కుర్మతి రమేష్, బోయ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సేవలకు గుర్తింపు

**రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం హర్షదాయకం**

**మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్**




**క్రైమ్ మిర్రర్, నందిగామ:** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే సామాజిక సేవలను ప్రభుత్వం గుర్తించడం పట్ల కొత్తూరు, నందిగామ ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మహిళల అభ్యున్నతి చదువుతోనే సాధ్యమని మహిళలల్లో అక్షర జ్ఞానాన్ని నింపిన విజ్ఞాన జ్యోతి చదువుల సరస్వతి సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సంతోషకరమని అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించాలనే చిరకాల డిమాండ్ ను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని, సావిత్రిబాయి మహిళా లోకానికి జ్ఞాన మార్గాన్ని చూపడమే కాకుండా కుల వివక్ష, అంటరానితనం నిర్మూలనకు ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. సొంత ఖర్చుతో పాఠశాలలను ఏర్పాటు చేసి బాలికలకు విద్యను అందించిన గొప్ప విద్యా వేత్త అని కొనియాడారు. ఆమె రచనలు దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం కలిగించాయని గుర్తు చేశారు. సావిత్రిబాయి పూలే ధైర్య సాహసాలు ఉద్యమ పోరాట పటిమ మహిళా లోకానికి స్ఫూర్తి దాయకం అని చాటుతూ ప్రభుత్వం జనవరి 3 ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించి జీవో విడుదల చేయడం సంతోషకరమని తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ అన్ని రాష్ట్రాల్లో జనవరి మూడవ తేదీని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా జరపాలని కోరుతూప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కులవివక్ష, అఘాయిత్యాలు, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఎన్నో పద్యాలు కవితలతో సమాజంలో అవిద్యను రూపుమాపి, కులాలకతీతంగా అందరికీ విద్యాహక్కును అందించిన గొప్ప మహిళ అభ్యుదయ వాది సావిత్రిబాయి పూలే సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు . పార్టీలకు అతీతంగా ఎంపీలందరూ ఏకమై జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు జంగా నర్సింహా, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బుయ్యని వీరేందర్ గౌడ్, కావలి క్రిష్ణ, సీనియర్ నాయకులు వీర్లపల్లి నర్సింహా సామూలయ్య, మంచనపల్లి భాస్కర్,గుండాల వేణు, శ్రీహరి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ వెంకట్ చారి తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ

**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ ఆఫీసు ఆవరణలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని యూనియన్లు, ఇంజినీర్లు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, కార్మికులు, కాంట్రాక్టర్లు పాల్గొని సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మారం శ్రీనివాస్, ఇంజినీర్ నాయకులు రవీందర్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే దేశంలోని తొలి ఉపాధ్యాయురాలు, కవయిత్రిగా స్త్రీ విద్యకు మార్గదర్శకురాలిగా నిలిచారని ప్రశంసించారు. జనవరి 3ను జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం సంతోషకరమని వారు తెలిపారు.కార్యక్రమంలో 327 యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, కార్యదర్శి రాజేశ్వరరావు, 1104 యూనియన్ నాయకులు షఫీ, నరేందర్ రెడ్డి, టీఆర్వీకేఎస్ నాయకులు తోట వెంకటేశ్వర్లు, సైదులు, మైనార్టీ సంఘం రిజ్వాన్, సత్తార్, ఎస్సీ ఎస్టీ సంఘం నాయకులు, అధికారులు, సబ్ ఇంజినీర్లు, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలి

**ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు**



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి కోరారు. ఐద్వా, డివైఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డు కాలనీలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకంగా పండగలు ఉన్నాయని వాటిని కాపాడాలన్నారు. మహిళలు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా ముగ్గులు వేశారని చెప్పారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. మహిళా సమస్యల పరిష్కారం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని దీనికి మహిళలందరూ మద్దతు తెలిపాలని కోరారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. మహిళలు అక్యంగా ఉండి హక్కుల సాధన కోసం పోరాడాలని కోరారు. అనంతరం ఉత్తమ ముగ్గులకు బహుమతులు అందజేశారు. పోటీలో పాల్గొన్న వారందరికీ కాన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు పి.వరలక్ష్మి, సిపిఎం ఒన్ టౌన్ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు రవినాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, పరశురాములు, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, ఐద్వా నాయకులు గాదె పద్మ, అరుణ, కౌసల్య, పాదురీ గోవర్ధనా, ఉర్మిల,ఎస్ కె మున్నిసాబేగం, మణెమ్మ, నిర్మల, కోడి రెక్క మల్లయ్య, వాడపల్లి రమేష్, రమణ రెడ్డి పాల్గొన్నారు.

## భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే

**ఆర్టీఐ సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్**

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, హైదరాబాద్:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయం హైదరాబాదు లో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ.. సావిత్రీబాయి పూలే జయంతిని జనవరి 3న ఆమె గౌరవార్థం తెలంగాణ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకోవడం ఏటా ఆ రోజును "మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం"గా జరుపుకోనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పై హర్షం వ్యక్తం చేశారు.అంధకార భారతావనిలో మెరిసిన వేగుచుక్క సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. ఆమె బాలికా విద్యను ప్రోత్సహించి సమాజంలో ఉన్న అసమానతలను రూపుమాపడానికి కృషి చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం,తెలంగాణ మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్,రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముచ్చర్ల మల్లేష్, బండారి రాజు,కల్పన తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు

**మందమర్రి టౌన్ జనవరి 03 క్రైమ్ మిర్రర్:** జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శు క్రవారం రోజు అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రి భాపులే 194వ జయంతి ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సావిత్రిబా పూలే చిత్రపటానికి మాల వేసి, కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణ కమిటీ అధ్యక్షుడు సకినాల శంకర్ మందమర్రి పట్టణ గౌరవాధ్యక్షుడు పోలు శ్రీనివాస్ లు మాట్లాడుతూ సావిత్రిబా పూలే భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసినారన్నారు. జ్యోతీరావ్ పూలే భార్య యాగు సావిత్రిభాపులే కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి అని తెలిపారు.ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని అన్నారు. కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు పేర్కొన్నారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది అని సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు అని అన్నారు.కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బత్తుల సతీష్ బాబు, కోశాధికారి కాదలి



శ్రీనివాసరావు. జిల్లా ప్రధాన కార్యదర్శి నేరెళ్ల వెంకటేష్,పట్టణ ముఖ్య సలహాదారుడు రామసాని శేఖర్,మందమర్రి మండల అధ్యక్షుడు కుదిరె అంజయ్య ,వర్కింగ్ ప్రెసిడెంట్ బెర వేణుగోపాలరావు, వైస్ ప్రెసిడెంట్ దేవలపల్లి ప్రభాకర్,ఎదులపురం రాజు,పోలు సంపత్, గాండ్ల సంజీవ్,మాడగొని శంకర్,పొలు కుమార్,కొక్కుల సారంగపాణి ,గట్ల సారంగపాణి, స్వచ్ఛంద సేవా అధ్యక్షులు ఇబ్రహీం సామాజిక కవి రచయిత సుందిళ్ల రాజయ్య ,రమేష్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం తృతీయ మహాసభ

**నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ**

**గ్రామీణ వైద్యులను ప్రభుత్వం గుర్తించాలి : రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం తృతీయ మహాసభ ఖమ్మం ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రామారావు ఆజాద్ అధ్యక్షత సమావేశం నిర్వహించగా తెలంగాణ గ్రామీణ వైద్యుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సలీం హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వైద్యులపై దాడులు పెరిగిపోయాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో ప్రథమ చికిత్స చేసే గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం శిక్షణను ఇచ్చి గౌరవ వేతనం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యులంతా ఏకతాటిపై రావాలని ఆర్ఎంపీ వైద్యుల సేవలను ప్రభుత్వం గుర్తించాలని ఆర్ఎంపి పిఎంపీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకపోతుల లాలేశ్వరరావు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కేమా లక్ష్మీ మణి ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు మణెమ్మ రాష్ట్ర సాంస్కృతిక అధ్యక్షులు షేక్ ఫక్రుద్దీన్ రాష్ట్ర కోశాధికారి షేక్ రహీం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అభయా హాస్పిటల్ ఏవో కోరిపల్లి శ్రీనివాస్ దిశా హాస్పిటల్ నిర్వాహకులు మేకల సుగుణ రావు తదితరులు హాజరై ప్రసంగించారు. ఈ మహాసభలో గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు రాజా చారి నాగేశ్వరరావు అన్వర్ సలీం తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రి బాయ్ పూలే వేడుకలు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో శు క్రవారం మండల కేంద్రంలో సావిత్రీ బాయ్ పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి ఫులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,దరిపెల్లి వీరన్న యువజన కాంగ్రెస్ మండల అద్యక్షులు పసుల అశోక్ యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు ఇరుగు కిరణ్, పగిళ్ళ అశోక్ రెడ్డి, సాబాది వాసుదేవ రెడ్డి, చురకంటి చంద్రారెడ్డి, బంటు బద్రీ సేవదళ్ నియోజకవర్గ అద్యక్షులు పాల్వాయి నాగరాజు తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## అంకితభావంతో పనిచేయటం ద్వారానే గుర్తింపు- ఎంఈఓ బి.రాములు నాయక్

**నూతనకల్ క్రైమ్ మిర్రర్ :** డీటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ డైరీని శుక్రవారం మండల కేంద్రంలో ఎంఈఓ బి.రాములు నాయక్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కాట్ల రవికుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని అన్నారు.సమాజంలో డిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘానికి ఎంతో గుర్తింపు ఉన్నదని ఆ గుర్తింపును ఉపాధ్యాయులు కాపాడుతూ ఉన్నారని ఇంకా ముందు కూడా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేపాక లింగయ్య పాల్గొని మాట్లాడుతూ డిటిఎఫ్ వృత్తినిబద్ధత,సామాజిక బాధ్యత తో పనిచేస్తూ పేదల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది అన్నారు. కామన్ స్కూల్ విద్యా విధానం కొరకు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుంది అన్నారు.పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇరుగు యాదగిరి,దామల్ల వెంకన్న,జిల్లా కార్యదర్శి సిద్దిక్ పాష,మురళి,మంగు చంద్రశేఖర్ రెడ్డి, సౌనయ్య,దేవేందర్, అబ్రహం,ఎస్కె సైదులు,వి సైదులు నరసింహ చారి, రోచిష్ణు కుమార్,తిరుమలేష్,ఆర్ వెంకటేశ్వర్లు, బి భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి ఆశయాలు స్ఫూర్తిదాయకం

**సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్**



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక న్యాయ పోరాట నాయకి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ఆమె చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, మహిళా విద్యా, బడుగు వర్గాల అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలను ప్రశంసించారు.సావిత్రిబాయి పూలే మహాశయ ఆలోచనలు, కృషి మనకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కె. శంకర్ నాయక్, పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ, తహసీల్దార్ ఎన్. హరిబాబు,సిబ్బంది తదితరులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

# 2 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన**



**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 03 (క్రైమ్ మిర్రర్ ):** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్%డ%బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు. అనంతరం కొత్తగూడెం శ్రీ రామచంద్ర కళాశాలలో సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి మూడో తారీఖున రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం లో భాగంగా 657 కోట్ల రూపాయలు ఖర్చుతో అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించామన్నారు. గత ప్రభుత్వం హాస్టల్ పిల్లలకు ఇవ్వని మౌలిక వసతులు మా ప్రభుత్వంలో ఇందిరమ్మ రాజ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని హాస్టల్స్ లో 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందన్నారు. జిల్లా లో రామవరం ప్రాంతంలో ఎయిర్పోర్ట్ ఏర్పాటు కోసం కృషి చేస్తానన్నారు. అందుకోసం కొత్తగూడెం రుద్రంపూర్ ప్రాంతంలోని సింగరేణి, అటవీ, ప్రవేట్ భూములను ఏర్పాటు చేసుకొని రాబోవు ఆరు నెలల్లో కొత్తగూడెంలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటు చేస్తాం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం సాధించుకొని ప్రతి ఆడబిడ్డకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట ఏయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక వసతులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం ప్రభుత్వ హాస్టల్లో చదువుకున్న పేద విద్యార్థులకు కనీసం భోజనం పెట్టలేని పరిస్థితి అన్నారు. ఈనాడు ఇందిరమ్మ రాజ్యంలో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు.

**జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కలెక్టర్ ప్రత్యేక చొరవ...**

జిల్లాలో విస్తృతంగా పర్యాటక రంగం అభివృద్ధి చేయాలనే ప్రత్యేక ఆలోచనలతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చొరవతో ఈ ఏరు పండగను రూపొందించడం జరిగిందన్నారు. ఈ పండుగను జనవరి 9న వైకుంఠ ఏకాదశి శుభదినం సందర్భంగా మరియు ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం ప్రారంభం సందర్భంగా నిర్వహిస్తున్నారు. ఏరు అనేది ఈ జిల్లాలో మాట్లాడే గిరిజన భాషలో "నీరు" అని అర్థం. ఈ పేరు గోదావరి నది మరియు ఘాట్ల చుట్టూ నిర్వహించే వేడుకలను ప్రతిబింబించేందుకు ఎంపిక చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆలోచనలో భాగంగా, ఈ పండుగ భద్రాచలం కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం ఆలయం, గోదావరి నది మరియు బోటింగ్, కనకగిరి శిఖరం, గిరిజన గ్రామ అనుభవం, కిన్నెరసాని డ్యామ్ మరియు జింకల పార్కు వంటి పర్యాటక ప్రదేశాలపై దృష్టిని సారించేందుకు ప్రత్యేకంగా ఉంటుందన్నారు.

అనంతరం పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో 1 కోటి 70లక్షల రూపాయలతో హై లెవెల్ బ్రిడ్జి కు మంత్రి శంకుస్థాపన చేశారు. పాల్వంచ బైపాస్ రోడ్డుకు కొరకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి సీతారాంపట్నం నుండి పాండురంగాపురం గ్రామం వరకు 10 కోట్ల రూపాయల వ్యయం తో పాండురంగాపురం బ్రిడ్జి వద్ద మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ,ఐటీడీఏ పీవో రాహుల్ మరియు ఇతర శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు



## స్త్రీ జనోద్ధరణకు పాటుపడిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే: గగ్గురీ బాలకృష్ణ

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 04 (క్రైమ్ మిర్రర్ ):** తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయులు సంఘ సంస్కర్త స్ఫూర్తి ప్రదాత సావిత్రిబాయి పూలే జన్మదినం పురస్కరించుకొని భద్రాచలం నీటిపారుదల శాఖ సర్కిల్ ఆఫీస్ నందు సిబ్బంది ఆమే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గగ్గురీ బాలకృష్ణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహోన్నత వ్యక్తి అని ఆ రోజుల్లోనే బాల్య వివాహాలను నిర్మూలించి, స్త్రీ జనోద్ధరణకు పాటుపడిన మహనీయురాలు అని, ఆమె యావత్తు భారతదేశం గుర్తుంచుకోవలసి వ్యక్తి అని తెలుపుతూ ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం గర్వకారణం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పడిగ నరసింహారావు, గాంధీ, మల్లికార్జున, ప్రసాద్, మధుసూదన్ రావు, లింగమూర్తి, వెంకట నరసయ్య, చంద్రలేఖ, ప్రమోద్, రాజ్యలక్ష్మి, గంగరాజు, శాంతకుమారి, బ్రహ్మం, శ్రీనివాస్, నికిత, రాజు,వెంకటరమణ, విజయ్, కుమారి, శ్రీదేవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్ 03 జనవరి పెద్దపల్లి:** మహిళా విద్యకు సావిత్రీబాయి పూలే చేసిన సేవలకు గుర్తింపుగా సావిత్రీబాయి పూలే జయంతి ( ది03/01/2025 ) ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా ప్రకటించింది కాబట్టి తేదీ: 03.01.2025న రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం పండుగలా నిర్వహించుకోవాలని, ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయుల చేసిన సేవలను కొనియాడుతూ సెంటనరీ కాలనీ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నాగరాజుకుమారి మరియు లైన్స్ క్లబ్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్, రమణారెడ్డి, కళాధర్ రెడ్డి, కాట సత్యం పాఠశాల మహిళా ఉపాధ్యాయులు ఇందిరా, రజిత అనిషా,జ్యోతి, స్వాతి, సౌమ్య అపూర్వ, వసంత, కోమలత, సౌజన్య, బిందు,మౌనిక ,కావ్య మరియు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## మందమర్రిలో అంబేద్కర్ విగ్రహం వద్ద సావిత్రిబాయి జయంతి వేడుకలు



**మందమర్రి టౌన్ జనవరి 03 మిర్రర్:** మందమర్రి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘం నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో నాయకులు కేక్ కట్ చేసి పూలమాల వేసి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సేవలు మహిళ అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందనిఅన్నారు.జాతీయ బీసీ యువజన జిల్లా ఉపాధ్యక్షుడు రాయబారపు కిరణ్ మాట్లాడుతూ ఆధునిక యుగంలో కులతత్వం పై పోరాటం చేసిన మొట్టమొదటి మహిళా అని మహిళలకు విద్య ఎంతో నేర్పిస్తుందని పోరాటం చేసి ఆ కాలంలో బ్రిటిష్ వాళ్ళని ఎదిరించిందని అన్నారు. నూతన వ్యవస్థ కోసం స్త్రీల మహోన్నతి కోసం పోరాటం చేసిన మహిళ సావిత్రిబాయి పూలే అని తెలిపారు.ఇందుమూలంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ జనవరి 3 తారీకు ని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం ప్రకటించడం బీసీ సంక్షేమ యువజన సంఘం చాలా సంతోషంగా భావిస్తున్నాము అని అన్నారు.ఇందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో రవిరాజా, ఇస్మాయిల్, జమల్పురి సత్యనారాయణ,గరిగే సుమన్,వాసు, రాయబారపు జనార్ధన్,బొంతు రమేష్,రామసాని సురేందర్, చోటు,తాజు, శ్రీకాంత్,గణేష్ పాల్గొన్నారు.

## బియ్యం వ్యాపారిపై పిడి యాక్ట్- మిర్యాలగూడ డిఎస్పి

చట్టంపై గౌరవాన్ని మరిచిన నరసింహ రావుపై రౌడీ షీట్..

19 రోజుల రిమాండ్ తరువాత కూడా మారని తీరు..

ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో రంగంలోకి దిగిన మిర్యాలగూడ పోలీసులు..

చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తప్పవు.. తస్మాత్ జాగ్రత్త..




**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని తమ స్వార్థం కోసం పక్కదారి పట్టిస్తూ, కోట్లు సంపాదిస్తున్న దళారులపై నల్లగొండ పోలీసులు కన్నెర్ర చేశారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాలతో రంగంలోకి దిగిన మిర్యాలగూడ పోలీసులు, డిఎస్పి రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో వేట మొదలుపెట్టారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాన్ని మోసం చేస్తూ, అర్ధ రాత్రుల్ల సమయంలో ప్రభుత్వ బియ్యాన్ని సరఫరా చేస్తున్న మందపాటి నర్సింహా రావు ను మిర్యాలగూడ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2015 సంవత్సరం నుండి అక్రమ బియ్యం వ్యాపారం చేస్తూ, వాడపల్లి, మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్, వంటి ఎన్నో పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదైనప్పటికీ నర్సింహా రావు ప్రవర్తనలో ఇలాంటి మార్పు రాకపోవడంతో, 19 రోజుల రిమాండ్ తరువాత బెయిల్ పై వచ్చిన అతనిపై, మిర్యాలగూడ పోలీసులు పిడి యాక్ట్ పెట్టడంతో పాటు, అతని నేర చరిత్రను చూసిన పోలీసులు అతనిపై రౌడీ షీట్ కూడా ఓపెన్ చేశారు. పిడి యాక్ట్ నమోదు చేసిన పోలీసులు శుక్రవారం నర్సింహ రావును చంచల్ గూడ జైలుకు పంపారు. ఎస్పీ చర్యలపై ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు ను, వారి సిబ్బందిని ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర.**

**గండిపేట్(క్రైం మిర్రర్):** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర అన్నారు. శుక్రవారం 11వ డివిజన్‌లోని దర్గాఖలీజ్‌ఖాన్‌లో ప్రధాన రహదారి స్వీపింగ్, డోర్ టూ డోర్ చెతద్త సేకరణ, 12వ డివిజన్ హిమాయత్‌సాగర్‌లో డోర్ టూ డోర్ చెత్త సేకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తమ ఇంటితో పాటు పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమన్నారు. అందరూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ జవాన్లు మీర్జా తౌఫిక్, యాదగిరి, రాము తదితరులు పాల్గొన్నారు.



## సావిత్రిబాయి కృషితోనే మహిళల సాధికారత..!

**ఘనంగా నారేగూడ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు...!**

**సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు మొదలు..!**

**దళితరత్న అవార్డు గ్రహీత శివరాజ్...!**



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి::** దేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే చేసిన కృషితోనే మహిళలలో సాధికారత వచ్చిందని రాష్ట్ర దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం నారేగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఉన్నత,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మంజుల,పవన్ కుమార్,ఉపాధ్యాయులతో కలిసి సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళలు అర్పించారు.ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీత శివరాజ్ మాట్లాడుతూ దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా సావిత్రి బాయి ఎంతో కృషి చేశారని అన్నారు.అట్టడుగు వారికి, ముఖ్యంగా మహిళల కోసం చేసిన కృషి వల్లే నేడు మహిళలు అన్ని రంగాల్లో సాధికారతను సాధిస్తున్నారని అన్నారు. అదేవిధంగా మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలు ప్రైవేటుకు ధీటుగా కొనసాగుతున్నాయన్నారు.విద్యార్థులు, మహిళలు సావిత్రి బాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతిని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షణీయమన్నారు.అనంతరం మహిళ ఉపాధ్యాయులను ఉపాధ్యాయులు,దళిత రత్న అవార్డు గ్రహీత శివరాజ్ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విఠలయ్య, రవి, మహేష్ నాయక్, పుష్పలత, బందమ్మ,పద్మ, నాగమణి,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కిశోర్ బాలల, తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైక్య కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పర్వేద లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భవ్య మాట్లాడుతూ ఆడపిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమంలో భవ్య శ్రీవాణి స్పందన భార్గవి అమూల్య సుస్మిత శోభ మదర్స్ కమిటీ వెంకట్ అమ్మ, అంబేద్కర్ అధ్యక్షులు బి. లక్ష్మన్, తొంట నర్సింలు, కాడిగాని నర్సింలు, కాడిగాని కుమార్, మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన: ఎంఎల్ఏ

## ప్రభుత్వ ఆదర్శ పాఠశాల అధ్యాపకులను సన్మానించిన ఎం.ఎల్.ఏ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాలను సందర్శించిన మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదర్శ పాఠశాలలోని తరగతి గదులన్ని కలియ తిరిగి ఎంతమంది విద్యార్థులు వున్నారు.. వసతి గృహంలో ఎంతమంది విద్యార్థులు ఉంటున్నారనే విషయాలను కూడా ఆరా సంబంధించి తీసి వారి యొక్క స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు... ఆదర్శ పాఠశాలకు వంటగది, డైనింగ్ హాలు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వారు వెంటనే వాటిని మంజూరు చేయించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు... ఈ సందర్భంగా భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న మహిళ అధ్యాపకులకు సన్మానం చేశారు. ఎమ్మెల్యే.... విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ తల్లిదండ్రులు మిమ్మల్ని ఎంతో కష్టపడి చదివిస్తున్నారని చదువుతోపాటు మంచి సంస్కారాన్ని అలవర్చుకొవాలని, ఉన్నత శిఖరాలు అధిరోహించి మీ తల్లిదండ్రుల పేరు, ఈ ప్రాంత పేరు నిలబెట్టాలని సూచించారు... విద్యార్థులకు అధ్యాపకులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ జి.దేవ సింగ్, ఎంపిడిఓ స్వర్ణ కుమారి, ఎంపీ ఓ ఝాన్సీ, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్, మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్



రెడ్డి, మాజీ జెడ్ పి టి సి ఎలు గోటి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సీనియర్ నాయకులు పూల వెంకటయ్య, జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతి, రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవ (రాజు), గజ్జెల శివారెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ఆదర్శ పాఠశాల సిబ్బంది తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి



**గండిపేట్(క్రైం మిర్రర్):** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని శుక్రవారం టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకోవడం జరిగింది. ఆలయ పండితులు, అధికారులు ఘన స్వాగతం పలికి దర్శశనం అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి ఆశీస్సులతో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డికి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్‌లు.



**గండిపేట్(క్రైం మిర్రర్):** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకోని మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గుట్టమీది నరేందర్, గోరుకంటి విఠల్‌లు శుక్రవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యేను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం కోసం చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో సావిత్రీబాయి పూలే 194 జయంతి కార్యక్రమాలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** పేద, బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందించడంలో అగ్రవర్ణ అహంకారులు పేద వర్గాలకు చదువు రావోద్దు బోధించవద్దు అని అగ్రవర్ణ నిరంకుశ నిర్భంధనములపై ఉద్యమించిన సావిత్రిబాయి సేవలు చిరస్మరణీయమని రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవ కమిటి అ్యధ్యక్షుడు పచ్చ నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యంలు పేర్కొన్నారు. రాజేంద్రనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గొల్కొండ రాజుకుమార్, పంబాల రాజు, సలహాదారులు డాక్టర్ శ్రీరాములు, బీసీ నాయకులు కోళ్లమీది యాదయ్య, నయీమ్, భిక్షపతి, మల్లికార్జున్, శ్రీనివాస్‌యాదవ్, రాధాకృష్ణ, దళిత నాయకులు వీర్లపల్లి నవీన్, క్రాంతికుమార్, మల్లేష్, బర్ల సుమన్, కె.గౌతమ్, పత్యార నర్సింహ్మా, సంతోష్, కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజల్లో ఉండే వారికి పదవులు

### తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల్లో ఉండే వారిని తప్పకుండా పదవులు లభిస్తాయని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ పేర్కొన్నారు. గుడిమల్కార్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తలారి మల్లేష్, వైస్ చైర్మన్ కె.శేఖర్‌లు నియమితులైన సందర్భంగా శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిఆర్ టి యు టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలోని



ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పిఆర్ టి యు టి ఎస్ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను మండల విద్యాధికారి మన్నే అగ్గి రాములు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గంధం చంద్రకళ శుక్రవారం ఆవిష్కరించారు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర పిఆర్టియు యూనియన్ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సంబంధించిన క్యాలెండర్ ను మండల కేంద్రంలో ప్రారంభించుకుంటున్నామని యూనియన్ ఆశయాలకు కట్టుబడి పని చేస్తూ యూనియన్ ఐక్యతను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఎం నర్సిరెడ్డి పిఆర్ టియుటిఎస్ గుండాల మండల అధ్యక్షులు జంపాల రాజు,ప్రధాన కార్యదర్శి గౌడుగు బాలరాజు , మండల కార్యదర్శి కూరెళ్ళ రవి,జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణయ్య , జిల్లా కార్యదర్శి కొండబోయిన శ్రీను , గౌరవ ప్రాధమిక సభ్యులు ఎల్ ఎఫ్ ఎం హెచ్ ఎం లు విద్యావతి,నిజాం, వెంకన్న,సునీల్,కృష్ణ, వేణు,మచ్చగిరి,సుచరిత, స్వప్నలత, ప్రియాంక, సావిత్రి,మౌనిక గుండాల కాంప్లెక్స్ హెచ్ఎం రామకృష్ణ ఉపాధ్యాయులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## సబితాఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డిలను కలిసిన వట్టినాగులపల్లి నాయకులు.

**గండిపేట్(క్రైం మిర్రర్):** నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డిలను కలిశారు. బ్యాగరి విష్ణువర్ధన్, బక్కని సాయి, పి.బెంజిమెన్, ఈ.చిరంజీవి, జి.పొన్నయ్య, బి.విక్రమ్, ఏ.విజయ్‌లు వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## మాతా సావిత్రిబాయి పూలే కి భారతరత్న అవార్డును ప్రకటించాలి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు



**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి :** తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఆధ్వర్యంలో మాతా సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఘనంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కెవి కృష్ణారావు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా దినోత్సవంగా అధికారంగా ప్రభుత్వం ప్రకటించడం శుభ పరిమాణం అని సావిత్రిబాయి పూలే విద్యకు ఇచ్చిన ప్రాధాన్యత అలాగే ఆమె చేసినటువంటి త్యాగాన్ని గుర్తించి ప్రభుత్వ ఈ చర్య తీసుకుందని అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఆమెకు భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రతి పాఠశాలలో కళాశాలలో ఆమె ఫోటో ను పెట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ఆమె జయంతిని సెలవుదినంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.బహుజనులంతా ఏకతాటిపై కి వచ్చి సావిత్రిబాయి పూలే దంపతులను ఆదర్శంగా తీసుకుని రాజాధికారం అనే అంతిమ లక్ష్యాన్ని చేరుకోవడానికి తమ వంతుగా ప్రతి ఒక్కరూ ప్రయత్నం చేయాలని బహుజన రాజాధికారం వచ్చినప్పుడే మేమెంతో మాకు అంత వాటా వచ్చినప్పుడే సావిత్రిబాయి పూలే కి నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెళ్ళూరి విజయ్ కుమార్ గద్దె వెంకట్రామయ్య వేంపటి నాగేశ్వరావు నాయుడు ధామల్ల సత్యనారాయణ బాసాటి హనుమంతరావు దాస్ మహారాజ్ రెడ్డెబోయిన వరలక్ష్మి కామని అనంతలక్ష్మి స్వరూప ధనలక్ష్మి ప్రణయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో విజయ దుందుభి మోగించేందుకు నాయకులు, కార్యకర్తలు ఎక్కం కావాలి



మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, పట్లోళ్ల కార్తీక్ రెడ్డి.

**గండిపేట్(క్రైం మిర్రర్):** మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శుక్రవారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జీ పట్లోళ్ల కార్తీక్డిల ను మర్యాదపూర్వకంగా కలిశారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు శుక్రవారం వారిని కలిసి పలు అంశాలపై చర్చించారు. రాబోయే అన్ని ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నాయని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రానున్న పంచాయతీ ఎన్నికలతో పాటు కౌన్సిల్, కార్పొరేషన్ ఎన్నికల్లో స్థానిక నాయకులు సంసిద్ధులుగా ఉండాలని అందు నిమిత్తం ప్రతి కార్యకర్తకు వెన్నుదన్నుగా ఎల్లవేళలా మేముంటామని హామీ ఇచ్చారన్నారు. పార్టీ తలపెట్టిన ప్రజాభిప్రాయ సేకరణలో పాలు పంచుకొంటూ ప్రజా సౌకర్యార్థం ప్రజలతో మమేకమై ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనరాజ్, మహిళ రూపారెడ్డి, రాజేంద్రప్రసాద్, అందె లక్ష్మణావు, ఉపేంద్రనాథ్, విజయలక్ష్మి, రాంసుబ్బారెడ్డి, ఆరీఫ్, మొహ్మద్, టోనీ, జై, శ్రీధర్, సుమ, రేఖ, కృపాకర్, రవి, అనూష, మంజు, అన్షు, గుట్టమీది నరేందర్, విఠల్, మల్యాద్రినాయుడు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేను ఎలా జీవిస్తున్నానో ప్రజలకు తెలుసు

### కావాలంటే అద్దాల మేడలో ఉండేవాడ్నీ : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** మోదీ తన కోసం ఏమీ నిర్మించుకోలేదన్న విషయం ఈ దేశ ప్రజలకు తెలుసు అని, కానీ పేద ప్రజల కోసం మాత్రం నాలుగు కోట్ల ఇళ్లు నిర్మించినట్లు ప్రధాని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. నేను కూడా అద్దాల మేడ కట్టుకునేవాడిని అంటూ ఆమ్ ఆద్మీ పార్టీని ఆయన విమర్శించారు. ఇటీవల నిర్మించిన ఢిల్లీ సీఎం నివాసం కోసం భారీ మొత్తంలో ఖరీదైన వస్తువులను వాడారు. దానిపై ఆరోపణలు వస్తున్నాయి. పబ్లిక్ వర్క్స్ శాఖ రిలీజ్ చేసిన ఇన్వెంటరీలో విస్తుపోయే లెక్కలు ఉన్నాయి. సీఎం బంగ్లా కోసం చాలా హైఎండ్ ఎలక్ట్రానిక్ వస్తువుల్ని వాడినట్లు ఉన్నది. దీంతో బీజేపీ, ఆమ్ ఆద్మీ మధ్య రాజకీయ వేడి చెలరేగింది. గత పదేళ్ల నుంచి ఢిల్లీని ఆపద చుట్టేసిందని, అన్నాహజారేను ముందు పెట్టి, కొందరు నిజాయితీలేని వాళ్లు ఢిల్లీని ఆపదలోకి నెట్టేశారని, ఆప్ పార్టీ.. ఢిల్లీపై ఆపదలా పడి, మొత్తం దోచేసుకుంటోందని ప్రధాని విమర్శించారు. రాజకీయ, ఆర్థిక స్థిరత్వానికి ఇండియా సింబల్‌గా మారిందన్నారు. 2025లో భారత పాత్ర మరింత బలపడిందన్నారు. ఈ ఏడాది ప్రపంచ పట్టికలో ఇండియాను మరింత ఉన్నత స్థానంలో నిలపాలన్నారు. ఇండియాను అతిపెద్ద ఉత్పత్తి దేశంగా మార్చాలన్నారు. ఢిల్లీ అభివృద్ధికి ఇది చాలా ముఖ్యమైన రోజు అని ప్రధాని మోదీ తన ట్వీట్‌లో వెల్లడించారు. జుగ్గి-జోప్రి అర్బన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టుకు చెందిన 1675 ఫ్లాట్లను ప్రధాని మోదీ ఆవిష్కరించారు. అశోక్ విహార్ ఏరియాలోని స్వాభిమాన్ అపార్ట్‌మెంట్‌లో నిర్మించిన ఈబ్ల్యూఎస్ ఫ్లాట్లకు చెందిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందజేశారు.

## మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి: మోడీ

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు ప్రధాని నివాళులర్పించారు. ఆమె విద్య, సామాజిక సంస్కరణల రంగంలో అగ్రగామి, మహిళా సాధికారతలో మార్గదర్శి అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడంలో మాకు ఆమె స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. 1831లో మహారాష్ట్రలో జన్మించిన ఆమె సంఘసంస్కర్త జ్యోతీరావు పూలేను వివాహం చేసుకున్న తర్వాత మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించారు. మహిళలకు విద్యను అందించడంలో విశేష కృషి చేశారు. భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచారు.

## చైనాలో మరో వైరస్ వ్యాప్తి

### ఆస్పత్రులకు క్యూ కట్టిన జనం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** చైనాలో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కట్టారంటూ వస్తోన్న వార్తలు మరోసారి ప్రపంచాన్ని వణికిస్తున్నాయి. 2001లోనే గుర్తించిన హ్యూమన్ మెటానిమోవైరస్... ప్రస్తుతం డ్రాగన్ దేశంలో వెలుగు చూస్తోన్న కేసులకు ఓ కారణం. చైనా ఉత్తర ప్రాంతంలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆసియా దేశాలు కూడా దీనిపై దృష్టిసారించాయి. హెచ్‌ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువని అంటున్నారు.

## లద్దాఖ్‌లోని సరిహద్దుల్లో చైనా స్థావరాలు

### తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** లద్దాఖ్‌లోని సరిహద్దు ప్రాంతంలో చైనా రెండు స్థావరాలను ఏర్పాటు చేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ ప్రాంతంలో చైనా ఆక్రమణలను ఎన్నడూ అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఇటువంటి చట్ట విరుద్ధ, బలవంతపు ఆక్రమణలు చేయడం వల్ల వాటికి చట్టబద్ధత కల్పించినట్లు కాదని పేర్కొంది. ఇదే అంశంపై దౌత్యమార్గాల ద్వారా చైనాకు తమ నిరసన వ్యక్తం చేసినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. 'చైనాలోని హోటాన్ ప్రాంతంలో కొత్తగా రెండు కౌంటీల నిర్మాణానికి సంబంధించిన ప్రకటన చూశాం. ఈ కౌంటీల్లో కొంత భాగం లద్దాఖ్ పరిధిలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని ఎన్నడూ అంగీకరించం. ఈ కొత్త కౌంటీల ఏర్పాటు అనేది ఈ ప్రాంతంలో భారత్‌కు దీర్ఘకాలంగా, స్థిరంగా ఉన్న సార్వభౌమాధికారంపై ఎటువంటి ప్రభావం చూపదు. ఇలా చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణలతో చట్టబద్ధత లభించదని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ డామ్‌ను నిర్మించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో భారత్ తొలిసారి స్పందించింది. దీనిపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది. ఈ అంశంలో పారదర్శకతతోపాటు దిగువ దేశాలతో సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. బ్రహ్మపుత్రను టిబెట్‌లో యార్లంగ్ జాంగ్బో అంటారు. దీనిపై 13,700 కోట్ల డాలర్ల వ్యయంతో బృహత్తర డామ్‌ను నిర్మించాలని చైనా ఇటీవల నిర్ణయించింది. హిమాలయాల్లో టిబెట్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు వంపు తిరిగే చోట బ్రహ్మపుత్రపై ఈ డ్యామ్‌ను నిర్మిస్తారు. దీనివల్ల అరుణాచల్‌తోపాటు అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. రెండు దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్ నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదలచేస్తే అక్కడి భూభాగాలను ముంచెత్తేపోయే ప్రమాదం ఉందని భారత్ ఆందోళన చెందుతోంది.

## నిముషప్రియ విడుదలకు కృషి

### విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** యెమెన్‌లో ఓ హత్యా నేరంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ నర్స్ నిమిష ప్రియ కు మరణశిక్ష ఖరారైంది. ఆమెను విడిపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిపై తాజాగా విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. 'నిమిష ప్రియ కేసులో మేం పరిణామాల న్నింటినీ సునిశితంగా పరిశీలిస్తున్నాం. ఈ కేసులో ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తోందని తెలిపారు. కాగా.. నిమిషను విడిపించాలని ఆమె కుటుంబం కేంద్రాన్ని అభ్యర్థిస్తోంది. యెమెన్ దేశ అధ్యక్షుడి నిర్ణయంతో ఆమెకు నెల రోజుల లోపులో మరణశిక్ష అమలయ్యే అవకాశాలు ఉన్నాయని ఇదివరకే పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇదిలావుంటే మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ను పదవి నుంచి దింపేందుకు అక్కడి ప్రతిపక్షాలు కుట్ర చేశాయని అందులో భారత్ ప్రమేయం ఉందని ఆరోపిస్తూ యూఎస్ మీడియా ప్రచురించిన కథనాన్ని విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అందులో ఎలాంటి విశ్వసనీయత లేదని పేర్కొంది. ముయిజ్జును అభిశంసించేందుకు ఆయన సొంత పార్టీలోని 40 మంది ఎంపీలకు కూడా లంచం ఇవ్వాలని అక్కడి ప్రతిపక్ష పార్టీ మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీ యత్నించిందని, అందుకోసం భారత్ నుంచి 6 మిలియన్ల డాలర్ల సాయం కోరిందని ఆ కథనం సారాంశం.

# 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం

### సంపద సృష్టించడం..ప్రజలకు పంచడమే ధ్యేయం

### దత్తపీఠం దర్శించుకున్న సిఎం చంద్రబాబు నాయుడు



**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యం అని సిఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలో విజన్-2020 ప్రకటిస్తే చాలా మంది తప్పుబట్టారు. కానీ ఆ విజన్ ఫలితాలు ఇవాళ అందరికీ కనిపిస్తున్నాయి. ఇప్పుడు విజన్-2047 గురించి ఆలోచిస్తున్నాం. సంపద రావాలి.. ప్రజలు సంతోషంగా ఉండాలి. ఈ విషయంలో ముందుకు వెళ్లడమే తప్ప వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. విజయవాడ పటమటలోని దత్త పీఠాన్ని సీఎం చంద్రబాబు సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి గణపతి సచ్చిదానందస్వామితో చంద్రబాబు సమావేశమయ్యారు. సీఎంకు స్వాగతం పలికిన గణపతి సచ్చిదానంద స్వామి.. తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం రాష్ట్రంలోని 42 ప్రాంతాల్లో చేపట్టబోయే దత్త క్షేత్రనాథ్ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 'స్వామీజీని దర్శించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. సచ్చిదానంద స్వామీజీ ఆశీస్సులు తీసుకున్నా. సమాజహితం కోసమే సచ్చిదానంద పనిచేస్తున్నారు. నా కష్టాలు తొలగాలని పూజలు చేసి నాకు ప్రసాదం అందించారు. ఆధ్యాత్మిక భావన మనలో ఉండాలి. ఎప్పుడూ యథార్థాన్ని చెప్పే పరిస్థితిలో మనం ఉండాలి. భగవంతుడి ఆశీస్సులు కూడా తోడుగా ఉండాలి. రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదగాలి. పేదరికం పూర్తిగా పోవాలి. ప్రజలు సంతోషంగా ఉండాలని నేను కోరుకుంటున్నా. ఆ దిశగా కృషి చేస్తాం. ప్రజలు నాపై నమ్మకం పెట్టుకోవాలి.. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు తీసుకెళ్లే బాధ్యత నేను తీసుకుంటాను' అని చంద్రబాబు అన్నారు. గణపతి సచ్చిదానందస్వామి మాట్లాడుతూ.. 'కృష్ణానది ఒడ్డున జరిగిన సభను మర్చిపోలేను. చంద్రబాబు కర్మ యోగి.. ఆయన సంకల్పించిన పనులు నిర్విఘ్నంగా జరుగుతాయి. చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండటమే కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కావడం తథ్యం. ఆయనకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.

# పేదలను మభ్యపెట్టి అవయవాల తస్కరణ

### అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవు

### ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ హెచ్చరిక



**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** పేదలను మభ్యపెట్టి అవయవాలు తీసుకునే ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరించారు. అవయవ దానంపై మెడికల్ కళాశాల్లో శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. అవయవ దానంపై ప్రజల్లో అవగాహన తీసుకురావడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రోజుకు 5 బ్రెయిన్ డెడ్ కేసులు వస్తున్నాయని చెప్పారు. అవయవ దానం చేయడానికి ప్రజలు ముందుకు రావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ను ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ శుక్రవారం సందర్శించారు. ఈ సమయంలో మంత్రికు నిరసన సెగ తాకింది. మెడికల్ పీజీ కౌన్సెలింగ్‌లో అక్రమాలపై తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కౌన్సెలింగ్‌లో లోపాలు మంత్రికి చెప్పుకునేందుకు తల్లిదండ్రులు వచ్చారు. సమస్య చెబుతున్న వినకుండా మంత్రి సత్య కుమార్ ముందుకు వెళ్లిపోయారు. మంత్రి సత్యకుమార్ తీరుపై తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేశారు. వైద్యశాఖ నిర్లక్ష్యంతో మెడికల్ విద్యార్థులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ స్పందించాలని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు. అయితే మెడికల్ పీజీ కాలేజ్ కౌన్సెలింగ్ వివాదంపై మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించారు. జగన్ ప్రభుత్వం నిర్వాకం వల్లే మెడికల్ పీజీ కౌన్సెలింగ్‌లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కోర్టు తీర్పుల వల్లే పీజీ విద్యార్థులు ఇబ్బందులు ఏదుర్కొంటున్నారని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వేసిన కమిషన్ అనేక విషయాలను పరిగణనలోకి తీసుకోలేదన్నారు,

## కుంభమేళాలో వాతావరణ సమాచారం

### ప్రతి 15 నిముషాలకు మార్పులపై అలర్ట్

**ప్రయాగ్‌రాజ్,(క్రైమ్ మిర్రర్):** కుంభమేళా నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తులు అక్కడి వాతావరణం గురించి తెలుసుకునేందుకు వాతావరణ శాఖ వెబ్‌సైట్‌లో ప్రత్యేక పేజీని పొందుపర్చామని ఐఎండీ డైరెక్టర్ మనీశ్ రణాల్కర్ తెలిపారు. ఈ వెబ్‌సైట్ ద్వారా ప్రతీ 15 నిమిషాలకు ఒకసారి వాతావరణంలో వచ్చే మార్పులను తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా రోజుకు రెండుసార్లు వాతావరణ సూచనలను అందులో జారీ చేస్తామని వెల్లడించారు. దీని కోసం కుంభమేళా నిర్వహించే ప్రాంతాన్ని తాత్కాలిక జిల్లాగా ప్రకటించామన్నారు. మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 కోట్ల మంది వస్తారని అంచనా. ఈనేపథ్యంలో అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కాగా ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయి మంచు దట్టంగా కురుస్తోంది. కుంభమేళా నిర్వహించనున్న ఉత్తరప్రదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో అధికారులు భక్తుల కోసం మరిన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కుంభమేళాకు హాజరయ్యే భక్తుల అవసరాలు, భద్రత కోసం ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో పాల్గొనేవారి సంఖ్యను ఎప్పటికప్పుడు లెక్కించడంతోపాటు వారికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటుచేయడం కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నామని అధికారులు పేర్కొన్నారు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు 1.6 లక్షల టెంట్లు, 1.5 లక్షల మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు. భద్రత కోసం పారామిలటరీ బలగాలు సహా 50 వేల మంది సిబ్బంది ఆ ప్రాంతంలో మోహరించారని తెలిపారు.

## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

### శుకవ్రారం ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ,(క్రైమ్ మిర్రర్):** ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చక్రధారి శరణ్ సింగ్ ప్రమాణం చేయించారు. రాజధాని భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్, మాజీ సీఎం నవీన్ పట్నాయక్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు. కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కంభంపాటి హరిబాబు 2021 జులైలో తొలిసారి మిజోరం గవర్నర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ రాజీనామాతో.. ఆయన స్థానంలో కంభంపాటి హరిబాబును నియమిస్తూ గతేడాది డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది. అదేవిధంగా కేంద్ర హెూంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా శుక్రవారం మణిపూర్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.

## నూతన 'ఉత్సాహంతో ఉత్తమ సేవలందించండి

### 2025 క్యాలెండర్ ఆవిష్కరణలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** నూతన సంవత్సరంలో మరింత ఉత్సాహంతో పనిచేసి జిల్లానుఅభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషిచేద్దామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కోరారు. పీ ఎన్‌జీజీవో ఎన్‌టీఆర్ జిల్లాశాఖ 2025 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన సేవలందించ డంలో ఉద్యోగులది కీలకపాత్ర అన్నారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో ప్రజలకు చేరువ చేయడంలో మరింత సమర్థవంతంగా పనిచేయాలన్నారు. అభివృద్ధిలో జిల్లాను నెం.1 స్థానంలో నిలిపేందుకు ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషి అవసరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర అ 2047 దార్శనిక ప్రణాళికను విడుదల చేసిన నేపథ్యంలో ప్రణాళికలోని లక్ష్యాల సాధనలో ఉద్యోగుల పాత్ర కీలకమన్నారు. జిల్లా కార్యదర్శి డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలపడంలో, వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయడంలోనూ జిల్లా ఉద్యోగులు ముందుంటారన్నారు. ప్రగతి విషయంలో జిల్లాను ఆదర్శంగా నిలిపేందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక కార్యాచారణతో కృషిచేస్తున్నారని.. ఆయన సారథ్యంలో ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయడం జరుగుతోందన్నారు.

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 శనివారం 4-1-2025

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం పై నిషేధాజ్ఞలు కోనసాగింపు....

## రామగుండము పోలీస్ కమీషనరేట్



**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు. సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, ఐపీఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%ం%"%ం%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు. పరిస్థితుల ప్రభావం దృష్ట్యా ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి.ఎన్.ఎస్223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు డీజే ,డ్రోన్ లపై నిషేధాజ్ఞలు పొడగింపు..... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల్ వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నిషేధాజ్ఞలు 01-01-2025 నుండి 01-02-2025 వరకు కొనసాగుతాయని తెలిపారు పరిస్థితుల ప్రభావం ఈ కాలం పరిమితి పొడిగించబడే అవకాశం ఉందని అన్నారు. (భారతియ న్యాయ సంహిత) బి ఎన్ ఎస్ 223, హైదరాబాద్ నగర పోలీసు చట్టం, 1348 ఫసలీ నిబంధనలను అనుసరించి నిషేధాజ్ఞలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిపి హెచ్చరించారు.



## ఆక్రమణకు గురైన ప్రభుత్వ ఇళ్ల స్థలాల భూమిని పరిశీలిస్తున్న ఎమ్మార్వో ఎంపిడిఓ

**క్రైమ్ మిర్రర్,నాంపల్లి:** నాంపల్లి మండలం పరిధిలోని వడ్డేపల్లి గ్రామంలో 2004 సంవత్సరంలో ఆ గ్రామ శివారులో కొన్ని సర్వే నెంబర్ల లో ఆనాటి ప్రభుత్వం పేదలకు ఇండ్లు నిర్మించుకోవాలని ఐదు ఎకరాలలో వంద మందికి పైగా పట్టా సర్టిఫికెట్స్ పంపిణీ చేశారు. పేదలకు ఆర్థిక పరిస్థితులు బాగాలేక ఇండ్లను నిర్మించుకోలేకపోయారని, ఈ మధ్యన కొంతమంది భూ కబ్జాదారులు పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలపై కన్నేసి వాటిని అక్రమిస్తున్నారు అని ప్రజల ఆరోపిస్తున్నారు, గురు వారం రోజున నాంపల్లి తాసిల్దార్ దేవ సింగ్, ఎంపీడీవో మేరీ స్వర్ణకుమారి, ఎంపీ ఓ ఝాన్సీ లకు ఇండ్ల స్థలాల లబ్ధిదారులు ఫిర్యాదు చేసినారు. వారి ఫిర్యాదు మేరకు శుక్రవారం రోజున వారు వడ్డేపల్లి గ్రామానికి వచ్చి ఇండ్ల స్థలాల లబ్ధిదారులను పిలిపించి పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాల భూమిని పరిశీలించి, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చిన ఇండ్ల స్థలాల భూమిని ఇతర వ్యక్తులు ఆక్రమించడాని కి వీలులేదని, ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాల భూమిని ఎవరైన ఆక్రమిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు, ఇండ్ల స్థలాల బాధ్యులకు సర్వే నెంబర్ల వారీగా ఇండ్ల స్థలాలు ఇచ్చిన రికార్డ్స్ తెప్పించుకొని మీకు న్యాయం జరిగేటట్లు చూస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంటి స్థలాల లబ్దిదారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే




**గండిపేట్(క్రైం మిర్రర్):** సాంఘిక సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని విద్యా కమిటి చైర్మన్ జ్యోతి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆమె చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో , పూలమాలతో సత్కరించారు. సావిత్రిబాయి పూలే సమాజానికి చేసిన సేవలు, ఆమె జీవిత గాధను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు అనిత, ఉపాధ్యాయులు చంద్రకళ, విజయలక్ష్మి, ఆర్పీలు హేమలత, వినోద్‌కుమార్, సంధ్యా, అంగన్‌వాడీ టీచర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దుతున్నాం: కమీషనర్ శరత్‌చంద్ర

గండిపేట్(క్రైం మిర్రర్): పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కాలుష్యం విపరీతంగా పెరిగిపోతుందని దీనిని నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో విడుదల చేసిన గోడ పత్రికను కార్పొరేషన్ కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. అన్ని డివిజన్‌ల పరిధిలోని రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాలలో చెత్త పారవేయడం కానీ కాల్చడం గానీ చేస్తే ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం వారిపై తగు జరిమానా, కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజూలత, ఆర్‌వో కె.శివకుమార్,ఏఈఈ రాజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్లు వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# 48 గంటల ధర్నాను విజయవంతం చేయాలి

## మున్సిపాలిటీ కార్యాలయంలో మెమోరండం అందజేసిన నాయకులు




**గండిపేట్(క్రైం మిర్రర్):** అనేకేళ్లుగా మున్సిపల్ కార్మికులు పడుతున్న ఇబ్బందులను ఏ ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని దీనికి నిరసిస్తున్నామని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వీరేశం, సీఐటీయూ గండిపేట కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్, మున్సిపల జిల్లా అధ్యక్షులు యాదగిరిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం గండిపేట మండలం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర, మణికొండ మున్సిపాలిటీలో మేనేజర్ శ్రీధర్, నార్సింగి మున్సిపాలిటీలో కమీషనర్ అందుబాటులో లేకపోవడంతో ఎన్‌ఓడిలను కలిసి మెమోరండం అందజేశారు. వారు మాట్లాడుతూ 48 గంటల పాటు అన్ని మున్సిపల్ ఆఫీసుల ముందు ధర్నా నిర్వహిస్తామన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం పూర్తి అయిన మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించకపోవడం దుర్మార్గం అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మున్సిపల్ కార్పొరేషన్‌లో, మున్సిపాలిటీలలో సుమారు 65 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్‌ఎంఆర్ ఫిక్స్‌డ్ పే డైలీ వైస్ తదితర పద్ధతుల్లో పని చేస్తున్నారన్నారు. సిబ్బందిని పర్మినెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు అమలు కావడం లేదన్నారు. పని చేస్తున్న సమయంలో ప్రమాదాలు జరిగి అనేక మంది కార్మికులు మరణిస్తున్నారన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. రెండవ పిఆర్‌సిలో కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పనిదినం అమలు చేయాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన మట్టి ఖర్చుల నిమిత్తం 50 వేల తక్షణ సహాయంగా కుటుంబానికి అందజేయాలన్నారు. కార్మికులకు 10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. కార్మికులకు అందించే రెయిన్ కోర్టులు, స్వెటర్లు, సబ్బులు, కొబ్బరినూనె ఇతర సామాగ్రిని పూర్తిస్థాయిలో అందజేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులను కార్మికుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు సురేష్, నవీన్, కోశాధికారి నరేందర్, సి.హెచ్.వెంకటేష్, జగన్‌మోహన్‌రావు, మల్లేష్, సుభాష్, రామాంజనేయులు, శ్రీధర్, తౌఫిక్, కృష్ణ, సి.హెచ్.రాము, లక్ష్మినారాయణ, నర్సింహ్మా, జనార్ధన్‌రెడ్డి, మహిపాల్, హైమద్, శ్రీధర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించడం హర్షనీయం

### మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి




**గండిపేట్(క్రైం మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సావిత్రిబాయి పూలే జయంతిని జరపాలని నిర్ణయించడం హర్షనీయమని మణికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకోని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిఆర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే దేశంలోనే మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా సేవలందించారన్నారు. గొప్ప సంఘ సంస్కర్తగా మహిళలు విద్యలో రాణించాలని ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ధశరథ్‌నాయక్, బుద్ధోళ్ల శ్రీరాములు,నీలేష్‌ప్రసాద్ దుబే, మార్కెట్ కమిటి డైరెక్టర్లు బాల్‌రెడ్డి, ఏర్పుల కుమార్, లక్ష్మిశ్రీ, నాయకులు శ్రావణ్‌కుమార్, చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

### రాజేంద్రనగర్ ఎంఈవో శంకర్ రాథోడ్.



**గండిపేట్(క్రైం మిర్రర్):** సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శంకర్, ఉపాధ్యాయులు, లత, ఆశాజ్యోతి, షేక్ అల్లావలి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక కారు, గూడ్స్ వాహనం ఢీ

**గండిపేట్(క్రైం మిర్రర్):** అతివేగంగా వచ్చిన కారు ముందు వెళ్తున్న గూడ్స్ వాహనాన్ని ఢీకోట్టిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డుపై గూడ్స్ వాహనం వెళుంది. ఈ క్రమంలో వెనుక నుంచి ఓ ఫార్చుర్నర్ కారు వేగంగా వచ్చి గూడ్స్ వాహనాన్ని ఢీకోట్టింది. ఈ ఘటనలో గూడ్స్ వాహనం బోల్తాకోట్టింది. ఈ సమయంలో ఇందులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు కావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణం అని పోలీసులు తెలుపుతున్నారు. కారు నడుపుతున్న సమయంలో మద్యం సేవించి ఉన్నారా లేదా అని వివరాలను సేకరిస్తున్నామని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడామీలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు.



గండిపేట్(క్రైం మిర్రర్): తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడామీలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉమెన్స్ టీచర్స్ డేను పురస్కరించుకోని సావిత్రీబాయి పూలేకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అకాడామీ డైరెక్టర్ అభిలాష బిస్ట్ పాల్గొని సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహిళల విద్య కోసం ఆమె చేసిన గొప్ప పోరాటాన్ని, స్కూల్స్ ఏర్పాటు చేసిన ప్రయత్నాలను కొనియాడారు. అకాడామీ డిప్యూటీ డైరెక్టర్లు , అసిస్టెంట్ డైరెక్టర్లు, డిఎస్‌పి, సిబ్బంది సావిత్రీబాయి పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ మురళీధర్, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, రమణ, ప్రసాద్, భూపాల్, శ్రీనివాసరావు, డిఎస్‌పిలు, సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.